




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ









| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 322 | ది. 7-3-2026 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 322 | Date : 7-3-2026 | Saturday | Pages : 8 | Rs.1/- |


# అభివృద్ధికి అవరోధంగా ఉన్న చట్టాల రద్దు

## ద్రవ్య వినిమయ బిల్లు సహా వివిధ అంశాలపై శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగం

- 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ పై త్వరలో నిర్ణయం
- ఫ్యాక్షనిజం, నక్సలిజం పోయి..రప్పా రప్పా రాజకీయం వచ్చింది
- నాడు ప్రభువా క్షమించు అన్న జగన్..కల్తీ నెయ్యితో ఘోర అపచారం చేసి ఏడుకొండల వాడిని క్షమాపణ అడగలేదేం
- 5 కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అసెంబ్లీలో చర్చలు, నిర్ణయాలు
- ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రవర్తనతో ప్రభుత్వానికి ఇబ్బందులు తేవొద్దు
- ఆత్మనిర్భర్- వికసిత్ భారత్ సంకల్పంపై చేసిన తీర్మానానికి శాసనసభ ఆమోదం

**అమరావతి, మార్చి 6 (వార్తాప్రభ) :** సామాజిక మాధ్యమాల కారణంగా 13 ఏళ్ల లోపు పిల్లలు నష్టపోకుండా నిషేధించే అంశాన్ని పరిశీలిస్తున్నామని త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికి సంబంధించి 90 రోజుల్లో విధి విధానాలు ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో విచ్చల విడితనంపై మంత్రి నారా లోకేష్ లోకేశ్ అధ్యయనం చేసి కొన్ని సిఫార్సులు చేశారని సీఎం అన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. గత పాలకుల అస్తవ్యస్త విధానాల కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. 'గత పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. గడచిన 20 నెలల్లో కష్టాలు, సమస్యల్ని అధిగమించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి సంక్షేమం వైపుగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 15 రోజుల పాటు జరిగిన శాసనసభలో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు గురించి చర్చలు జరిగాయి. భావితరాల భవిష్యత్ నిర్ణయించేలా ఈ సమావేశాల్లో చర్చలు, నిర్ణయాలు జరిగాయి. విభజన వల్ల, గత పాలకుల విధ్వంసం వల్ల నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సహకారంతో కీలకమైన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు చేస్తున్నాం. గత ఎన్నికల్లో కూటమి తరపున పోటీ చేసిన అభ్యర్థుల్లో 94 శాతం మంది గెలవటం మా అందరిపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనం. ఎన్డీఏ పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి తెలిపారు.



**ప్రజలు ఓటేస్తేనే అధికారం..ప్రతిపక్షం..** 'తీవ్ర అగమ్య గోచరంగా మారిపోయిన రాష్ట్ర భవిష్యత్తును తిరిగి నిర్మించేలా, గట్టెక్కించే బాధ్యత తీసుకున్నాం. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టాం. ఎన్డీఏ పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో వెళ్ల బట్టే అనుకున్నది సాధించగలిగాం. ప్రతిపక్షంలో ఉన్న పార్టీ శాసన సభకు రాకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే శాసనసభకు వస్తామని చెప్పటం ఏమిటి.? ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం, ప్రతిపక్ష హోదా వస్తాయి. ఈ నిబంధనలన్నీ రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నాయి. ఇవన్నీ తెలియకుండానే రాజకీయం చేస్తున్నారు. గత పాలనలో అన్ని వ్యవస్థలూ ధ్వంసం అయ్యాయి. అలాంటి పరిస్థితిని చక్కదిద్ది గాడిన పెట్టాం. 92 కేంద్ర ప్రాయోజిత పథకాలను నిర్వీర్యం చేశారు. కేంద్రం నిధులు దారి మళ్లించారు. ఒక్క జల జీవన్ మిషన్‌లోనే రూ.85 వేల కోట్లు రావాల్సి ఉంటే కేవలం రూ.25 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదనలు పెట్టారు. ఆ పథకానికి 5 ఏళ్లలో చేసిన ఖర్చు కేవలం రూ.2,500 కోట్లు మాత్రమే. మేం అధికారంలోకి వచ్చాక పథకం సమయాన్ని పొడిగించాలని కోరాం. ఇంటింటికీ కుళాయి ఇచ్చేలా ఈ జల్ జీవన్ మిషన్‌ను ప్రణాళిక చేశాం. దీనిపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందిస్తున్నాను.' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**అధిక వడ్డీలకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టు ప్రజాధనం దుర్వినియోగం..** 'ప్రజలకు మెరుగైన సుపరిపాలన ఇచ్చేందుకు నిరంతరం పోరాటం చేశాం. గత పాలకులు ప్రభుత్వ ఆస్తులు కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. ఎమ్మార్వో ఆఫీసు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సర్క్యూట్ హౌస్ లాంటి ఆస్తులను తాకట్టు పెట్టారు. 12, 13 శాతంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ప్రభుత్వ ఆర్థిక వనరుల్ని దుర్వినియోగం చేశారు. రూ.43,298 కోట్ల విలువైన అప్పులకు ప్రభుత్వం రీ షెడ్యూలు చేయించాం. తద్వారా రూ.328 కోట్ల మేర ఆదా అవుతుంది. మరో రూ.1 లక్ష కోట్ల మేర అప్పులు కూడా రీ షెడ్యూలు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని వల్ల రూ.1,658 కోట్ల వెసులుబాటు వస్తుంది. ఈ నిధులతో మరో సంక్షేమ పథకాన్ని అమలు చేసే అవకాశం ఉంటుంది. ఒక వ్యక్తి తన స్వార్థంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ధ్వంసం చేసేశారు. గోదావరి పుష్కరాల కంటే ముందే ప్రాజెక్టును జాతికి అంకితం చేసి నీళ్లు ఇస్తాం. కేంద్ర సహకారంతో అమరావతి రాజధానిని ట్రాక్‌లో పెట్టాం. మూడేళ్లలో రాజధానికి ఓ రూపు వస్తుంది. వచ్చే సమావేశాలకు ఎమ్మెల్యేలు, మంత్రులు రాజధానిలోని వారి క్వార్టర్లలో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. కేంద్ర నిధులతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. తొలిసారి విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి వచ్చింది. స్టీల్ ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారాన్ని అందిస్తోంది' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**గత పాలనలో ట్రూ అప్.. కూటమి వచ్చాక ట్రూడౌన్..** 'రాష్ట్రానికి నీటి భద్రత అత్యంత ముఖ్యమైన అంశం. 20 నెలల్లో దీనికి అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. హంద్రీనీవాకు రూ.3850 కోట్లు ఖర్చు చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకెళ్లాం. అనంతపురం లాంటి జిల్లాకు 55 టీఎంసీల నీటిని తీసుకువెళ్లాం. ప్రస్తుతం వేసవి వచ్చినా 628 టీఎంసీల నీరు వివిధ రిజర్వాయర్లలో నిల్వ ఉంది. సమర్థ నీటి నిర్వహణతోనే ఇది సాధ్యమైంది. భూగర్భజలాలు కూడా రాష్ట్రవ్యాప్తంగా గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలో 2.96 మీటర్ల మేర భూగర్భజలాలు పెరిగేలా వివిధ సంరక్షణా చర్యలు చేపట్టాం. భూగర్భ జలాలు పెరగటం వల్ల వ్యవసాయ విద్యుత్ వినియోగం తగ్గింది. ఆ మేరకు వ్యయాన్ని ఆదా చేసుకున్నాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కరెంటు ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. గత పాలకులు రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీల భారం ప్రజలపై మోపారు. ట్రూ అప్ భారం వేస్తే చరిత్రలో తొలిసారి మేం ట్రూడౌన్ చేశాం. రూ.4420 కోట్ల మేర ట్రూ అప్ భారాన్ని ప్రజలపై మోపకుండా చర్యలు తీసుకున్నాం. పీఎం సూర్యఘర్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సౌర ప్యానెళ్లు ఏర్పాటు చేసి ఇంటిపైనే విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. యూనిట్ కొనుగోలు ధరను రూ. 5.19 నుంచి 4.80కు తగ్గించేలా చర్యలు చేపట్టాం. అగ్రిటెక్‌తో వ్యవసాయ రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. రూ.1 లక్ష కోట్లతో ఉమ్మడి ప్రకాశం సహా రాయలసీమ జిల్లాలను హార్టీ కల్చర్ హబ్‌గా పూర్వోదయ పథకం కింద అభివృద్ధి చేస్తాం' అని సీఎం తెలిపారు.

**ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు..** 'ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వాలనే పది సూత్రాలతో 2047 స్వర్ణాంధ్ర విజన్ రూపకల్పన చేశాం. ఆర్థిక అసమానతలు తగ్గించేలా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. త్వరలోనే ప్రతీ కుటుంబానికి ఫ్యామిలి బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టం కార్డును కూడా జారీ చేస్తాం. కేంద్రం, రాష్ట్రం అందించే పథకాలన్నిటినీ ఈ కార్డు ద్వారా ఇంటిగ్రేట్ చేస్తాం. రాష్ట్రంలో 25 నూతన పాలసీలు తీసుకురావటం ద్వారా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం.

# దండగగా మారిన ప్రతిష్టాత్మకమైన "ఉపాధి హామీ"

### –ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి ఆగ్రహం



**గుడ్లవల్లేరు,మార్చి 6 (వార్తాప్రభ) :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం దండగగా మారిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి అన్నారు. షర్మిలా రెడ్డి కొద్ది రోజులుగా చేపట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథక పరిరక్షణ యాత్ర మండలంలోని శుక్రవారం కౌతవరానికి చేరింది. కాంగ్రెస్ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పింఛన్లు రావటం లేదని...మంచినీళ్లు కూడా లేవని రచ్చబండ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. ఆ గ్రామస్తుల ఎదుటే కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో షర్మిలా రెడ్డి ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ వారు పథకాన్ని చంపేశారని ఆమె పేర్కొన్నారు. ఉపాధి కింద 100రోజుల పని కల్పించే చట్టం నీరు గారిపోయిందన్నారు. కరువు పనిని పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఉపాధి చట్టంలో పనులు గ్రామసభలకే ఉండావన్నారు. ఆనాడు గ్రామానికి ఏం కావాలో గ్రామసభలు నిర్ణయించుకున్నాయన్నారు. బీజేపీ కొత్త చట్టంలో గ్రామసభల హక్కులు తీసేశారని చెప్పారు. కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చి పనులు నిర్ణయించడం అన్యాయం అన్నారు. కేంద్రం దయా దాక్షిణ్యాల మీద ఉపాధి నడిపిస్తారా? అని ప్రశ్నించారు. వాళ్ళు ఇస్తే పని అని.. లేకుంటే లేదన్నారు. ఉపాధి హామీ చట్టం ఇక మీద కాంట్రాక్టర్ల చేతిలోకి వెళుందన్నారు. కాంట్రాక్టర్లకు లేబర్ సప్లై చేసేలా ఉపాధి చట్టాన్ని మార్చారన్నారు. రూ.80 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్నారని వివరించారు. బిజెపి కొత్త చట్టంలో 125రోజుల పని అనేది పచ్చి బూటకమన్నారు. ఇది ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమే అన్నారు. ఈ ఏట ఉపాధి కింద సగటున 52రోజుల పని దినాలు ఇవ్వలేక పోయారని గుర్తు చేశారు. 52రోజుల పని ఇవ్వలేని వాళ్ళు 125రోజులు అంటే ఎలా నమ్మాలని అడిగారు? బీజేపీ కొత్త చట్టంతో రాష్ట్రాల మీద భారం మోపారన్నారు. కాంగ్రెస్ తెచ్చిన చట్టంలో 90శాతం నిధులు కేంద్రమే ఇవ్వాలని తెలిపారు. కాని? ఇప్పుడు రాష్ట్రాలకు 40శాతం నిధులు ఇవ్వాలని చట్టం చేశారన్నారు. అప్పుల్లో ఉన్న ఆంధ్ర రాష్ట్రానికి 40శాతం నిధులు అనేది పెనుభారమన్నారు. కాంగ్రెస్ చట్టంలో రూ.500 కోట్లు ఇస్తే సరిపోయేదన్నారు. బీజేపీ చేసిన కొత్త చట్టంతో రాష్ట్రం మీద రూ.5వేల కోట్ల భారం పడుతుందన్నారు. పాత చట్టం కింద రూ.500కోట్లు ఇవ్వడానికే దిక్కులేదు గానీ రూ.5వేల కోట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు? రాష్ట్రంపై భారం పడే పథకానికి చంద్రబాబు ఒప్పుకోవడం దారుణమన్నారు. ఈ కొత్త చట్టానికి మద్దతు ఇచ్చి, మళ్లీ ఢిల్లీలో నిధులు కావాలి అని ఎందుకు అడుగుతున్నారని అడిగారు? రాష్ట్రాన్ని మోసం చేసే బీజేపీకి ఎందుకు బానిస అయ్యారని అడిగారు? రాష్ట్ర హక్కులను బీజేపీ కాలరాస్తున్నా బాబుకు పట్టడం లేదన్నారు. బీజేపీ తెచ్చిన ఈ కొత్త చట్టం అక్రమ చట్టమన్నారు. మళ్లీ వలసలను పెంచే చట్టమని చెప్పారు. మోదీ చట్టంతో గ్రామస్వరాజ్యం వినాశనమైందన్నారు. మోదీ ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. కాంగ్రెస్ తెచ్చిన పాత చట్టాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో టీడీపీ మండల సీనియర్ నాయకుడు పరిశిపోగు పోలయ్యతో పాటు పలువురికి షర్మిలా రెడ్డి కాంగ్రెస్ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# అంగన్ వాడీలు, ఆశావర్కర్లు, వీఏవోలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

- ధర్నాలు చేయాల్సిన అవసరం లేదు
- ఇది ప్రజా ప్రభుత్వం, పరదాలు కట్టుకుని తిరగడం లేదు
- మేం ఎవరినీ అరెస్ట్ చేయలేదు
- శాసనమండలిలో వైసీపీ సభ్యుల వాకౌట్ పై మండిపడ్డ మంత్రి లోకేష్



**అమరావతి,మార్చి 6 (వార్తాప్రభ) :** అంగన్ వాడీలు, ఆశావర్కర్లు, వీఏవోలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ధర్నాలు చేయాల్సిన అవసరం లేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అంగన్ వాడీల విషయంలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. వైసీపీ తీరును తప్పుబట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ రోజు ప్రతిపక్ష సభ్యులు వెనుక తలుపు నుంచి వాకౌట్ చేస్తున్నారు. మొన్న ముందు తలుపు నుంచి వాకౌట్ చేశారు. వారు వాకౌట్ చేయాల్సిన పనిలేదు. వినేందుకు సభ్యులకు ఓపిక ఉండాలి. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని ప్రతిపక్ష నేత బొత్స అన్నారు. అమరావతి పనులు ఎందుకు నిలిపివేశారు? అన్న క్యాంటీన్లను ఎందుకు మూసేశారు? అన్ని సంఘాలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇది ప్రజా ప్రభుత్వం. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. విద్యాశాఖలో కూడా వివిధ సంఘాలను కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషిచే స్తున్నాం. అంగన్ వాడీలు, ఆశావర్కర్లు, వీఏవోలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ధర్నాలు అసలు చేయాల్సిన అవసరం లేదు. మొన్న అంగన్ వాడీలకు సాయంత్రం 6 గంటల వరకు పర్మిషన్ ఇచ్చారు. వారు మధ్యాహ్న భోజనం కూడా అన్న క్యాంటీన్లలో చేశారు. మంచినీరు కూడా అందించాం. అంబులెన్స్ లు కూడా అందుబాటులో ఉంచాం. సాయంత్రం తర్వాత అనుమతి లేకుండా ఉండటంతో అందరం కంగారు పడ్డాం. వారి రక్షణ దృష్ట్యా బతిమిలాడి మహిళా కానిస్టేబుల్స్ తో తీసుకెళ్లడం జరిగింది. మేం ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ఎవరిపైనా కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. వారితో చర్చించే మేం పనిచేస్తాం. వారిని పిలుస్తాం, మాట్లాడతాం. వేతనాల పెంపు పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు. గౌరవ సీఎం గారు కూడా నిర్ణయం తీసుకుంటారని అంగన్ వాడీలకు తెలియజేస్తున్నా. ఆశావర్కర్లు, వీఏవోలకు కూడా ప్రభుత్వం తరపున హామీ ఇస్తున్నానని మంత్రి తెలిపారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL. CIVIL JUDGE (SENIIOR DIVISION) VIJAYAWADA**

I.P.No.77/2025

Between:

Mallemudi Peda Venkaiah @ Venkat -------Petitioner

And

Paladugu Nagarani & another -------Respondents

**Notice to Respondent Nos.1 and 2**

**Resp. No.1 :** Paladugu Nagarani, wife of Ramisetti Rama Krishna, R/o. GF-1, Sai Residency, 4th Line, 5th Cross, Manikya Nagar, KANURU, Krishna District

**Resp.No.2 :** Ramisetti Ramakrishna, son of Raja Rammohana Rao, R/o. GF-1, Sai Residency, 4th Line, 5th Cross, Manikya Nagar, KANURU, Krishna District

Take notice that the above petition filed by the petitioner praying orders against respondents. The same stood posted to 25.03.2026 for your appearance on that day you should attend the Hon'ble Court in person or through an advocate at 10.30 A.M. Failing which the matter will be decided in your absence by the Hon'ble Court.

#By order of the Hon'ble Court#

**SURAGANI VIJAYA KUMAR**

Advocate&Notary

Flat No.502, Green Meadows, Loyala Gardens, Opp.Loyala collage Main Gate, Vijayawada-520008

Vijayawada

04.03.2026


# ఆక్వా సాగు చేసే చెరువులన్నీ ఏపి సడా చట్టం కింద నమోదు కావాలి

- ఆక్వా రైతులకు రుణాలు, రాయితీలకు ఏపి సడా చట్టం కింద నమోదు తప్పనిసరి
- అధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష



**ఏలూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** జిల్లాలో ఆక్వా సాగు చేసే చెరువులన్నీ 'ఏపి సడా' చట్టం కింద నమోదు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం రెవిన్యూ, మత్స్య శాఖాధికారులతో ఏపి సడా చట్టం అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఏపి సడా చట్టం కింద 64 వేల 193 ఎకరాలు నమోదు చేయవలసి ఉండగా, ఇంతవరకు కేవలం 4693 ఎకరాలు మాత్రమే నమోదు కావడంపై అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన చెరువుల వివరాలను ఏపి సడా చట్టం కింద వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్వా చెరువుల యజమానులు వివరాలను, ఆధార్ అనుసంధానం చేసి 'ఏపి సడా' చట్టం కింద నమోదు చేయాలనీ, ఇందుకోసం అదనపు సిబ్బందిని కూడా డెప్యూటేషన్ పై అందిస్తామని కలెక్టర్ చెప్పారు. సన్న, చిన్నకారు ఆక్వా రైతులకు రుణాలు, రాయితీలు అందించేందుకు ఏపి సడా చట్టం కింద నమోదు తప్పనిసరన్నారు. మండలాల వారీగా ఆక్వా సాగు విస్తీర్ణంను గుర్తించి మత్స్య శాఖాధికారులు సర్వే రెవిన్యూ శాఖాధికారులతో సమన్వయము చేసుకుని నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని కలెక్టర్ మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, మత్స్య శాఖ రాష్ట్ర అధికారి లాల్ మొహమ్మద్, డిప్యూటీ డైరెక్టర్ రాజ్ కుమార్, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ లు, మత్స్య అభివృద్ధి అధికారులు, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఎక్స్ పో

### – క్రాంతి హై స్కూల్ కరస్పాండెంట్ మురళీమోహన్



**ఇబ్రహీంపట్నం,మార్చి 6 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఎక్స్ పోలు దోహదం చేస్తాయని క్రాంతి హైస్కూల్ కరస్పాండెంట్ వెనిగళ్ళ మురళీమోహన్ అన్నారు. కొండపల్లి క్రాంతి హై స్కూల్ లో ఒకటో తరగతి నుంచి 9 వ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. దీనిని కరస్పాండెంట్ మురళీమోహన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. విద్యార్థుల సబ్జెక్టుకు సంబంధించిన ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ లోని పలు అంశాలను ఎంచుకొని వాటిని ప్రాజెక్టు రూపంలో తయారు చేసే ప్రదర్శించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఇలాంటి సైన్స్ ఎక్స్ పోలు పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులు తరగతుల్లో నేర్చుకున్న సిద్ధాంతాలను ప్రాక్టికల్గా ఆచరణలో పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. బట్టీపట్టే విధానంతో కాకుండా నైపుణ్యంతో ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం వలన వారికి మాత్రమే కాకుండా మిగిలిన విద్యార్థులందరికీ అర్థమయ్యేలా వివరిస్తూ ఎప్పటికీ ఆ సిద్ధాంతాలు గుర్తుండేలా సబ్జెక్టు అర్థమవుతుందన్నారు. ముఖ్యంగా పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్ మెరుగుపడతాయని చెప్పారు. ఈ ఏడాది ప్రైమరీ తరగతుల విద్యార్థుల మాత్రమే కాకుండా ప్రీ ప్రైమరీ విద్యార్థులకు కూడా ఈ సైన్స్ ఎగ్జిబిషన్ లో అవకాశం కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ హిత ప్రయాణానికి ప్రోత్సాహం

● ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు ● కంపెనీల నుంచి నేరుగా రాయితీపై కొనుగోలు అవకాశం

● ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ● ఈవీల వినియోగంలో జిల్లాను మోడల్ జిల్లాగా మారుద్దామని పిలుపు

**విజయవాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణలో మేము సైతం అంటూ ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులను ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల వినియోగానికి చేరువచేసి.. తద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయాలనే ఉద్దేశంతో కంపెనీల నుంచి నేరుగా రాయితీపై జీరో డౌన్‌పేమెంట్, ఈఎంఐలతో ఈవీలను అందించే అవకాశం కల్పిస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో ద్విచక్ర వాహనాల కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది ఏ ఒక్కరి బాధ్యతో కాదని.. సమష్టిగా కలిసి అడుగులేస్తేనే భావితరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని బహుమతిగా అందించేందుకు అవకాశముంటుందన్నారు. పెరుగుతున్న వాయు కాలుష్యం, ఇంధనం ధరల నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు తమ దైనందిన ప్రయాణాల్లో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను ఉపయోగించడం



ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించడమే కాకుండా ఇంధన ఖర్చులను కూడా గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. ప్రభుత్వం కూడా పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహిస్తూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని విస్తృతంగా పెంచేందుకు పలు చర్యలు తీసుకుంటోందన్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరముందని.. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. పచ్చని పర్యావరణం, స్వచ్ఛమైన గాలి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**వాహన కొనుగోలుకు పేరు నమోదు ఇలా..** ఈవీ ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు పేరు, వృత్తి, కార్యాలయం పేరు, సీఎఫ్ఎంఎస్/ఐడీ నంబరు, మొబైల్ నంబరు తదితర వివరాలతో అవసరమైన ధ్రువీకరణపత్రాలను సమర్పించి ఈ నెల 9వ తేదీ సోమవారం నుంచి కలెక్టరేట్‌లోని ప్రత్యేక కౌంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. కేడీసీసీ బ్యాంకు సహకారంతో ఈ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతుందని కలెక్టరేట్ అధికారులు తెలిపారు.సమావేశంలో ఎల్‌డీఎం కె.ప్రియాంక, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గంగాభవాని అమ్మ వారికి వెండి తొడుగు



**మార్కాపురం,మార్చి 6 (వార్తాప్రభ) :** శ్రీ కాటంరాజు ఆలయంలో గంగా భవాని అమ్మ వారి మూల విరాట్టుకు భక్తులిచ్చిన వెండితో అలంకరణ తొడుగును చేయించడమైనదనీ దేవాలయ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ మరియు ముఖ్య బాధ్యులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ లు తెలిపారు. 90 శాతం టచ్ తో ఒక కేజీ రెండువందల ఎనభై అయిదు గ్రాముల బరువున్న ఈ వెండి తొడుగును గంగమ్మ తల్లి కి రానున్న మార్చి నెల 18వ తేదీన జరగనున్నటువంటి కాటమరాజు తిరునాళ్లకు అలంకరణ చేయగలమనీ వారు తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**తిరువూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆద్వర్యంలో పద వ తరగతి విద్యార్థులకు నిర్వ హించిన ప్రజ్ఞా వికాసం టాలెంట్ టెస్టులో విజేతలైన విద్యార్థులకు డిప్యూటీ విద్యా శాఖ అధికారి డివైఈఓ) శ్యామ్ సుందర్ తిరువూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేశారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ, పాఠశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం. రాఖీ తెలిపారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్



**విస్సన్నపేట,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో ముస్లిం సోదరులకు రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలు ఆశయాలు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలకు నిరంతరం మంచి చేయాలనే ఆలోచనతోనే ఉంటారని వారికి చెప్పారు.

## అబాకస్ జోనల్ లెవల్ టెస్ట్ లో సత్తా చూపిన వీరవల్లి వాణీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 6 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లోని నిర్వహించిన అబాకస్ జోనల్ లెవల్ టెస్ట్ లో వీరవల్లి వాణి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో స్కూల్ విద్యార్థులు ఎస్ భవ్యశ్రీ , షేక్ అబ్దుల్ నబీ లు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించడం జరిగింది. 20 మంది విద్యార్థులకు పైగా కన్సల్టేషన్ బహుమతులు సాధించారు. నందిగం రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా అబాకస్ కాంపిటీషన్లో చురుగ్గా పాల్గొని మంచి స్థానాలను సాధించడం గర్వంగా ఉందని ముందు జరిగే కాంపిటేషన్లో కూడా చురుగ్గా పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## సిద్ధార్థ విద్యార్థుల తో ఓపెన్ హౌస్ నిర్వహించిన హనుమాన్ జంక్షన్ పోలీస్



**హనుమాన్ జంక్షన్, మార్చి 6 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్ ఈరోజు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ లో ఉన్నటువంటి సిద్ధార్థ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు 8వ తరగతికి చెందినటువంటి వాళ్ళు దాదాపుగా 70 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా రిసెప్షన్ లిస్టు ఉద్యోగ విధానాల గురించి పిల్లలందరికీ ప్రత్యేకంగా వివరించారు. తర్వాత ఆఫీస్ రూమ్, పోలీస్ వారి విధివిధానాలు, అలాగే స్టేషన్ లోని ఎస్ ఐ 1, మరియు ఎస్ ఐ 2రూమును గురించి వివరించారు. ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఎఫ్ ఐ ఆర్) గురించి పిల్లలందరికీ ప్రత్యేకంగా వివరించారు. లాకప్ రూమ్స్, రికార్డ్ రూమ్, కేసు నమోదు, స్టేషన్ నో మరియు 112 నో, గురించి పిల్లలందరికీ తెలియజేశారు. అలాగే గంజాయి రవాణాలో పట్టు పడ్డ వాహనాలు మరియు ద్విచక్ర వాహనాలు చూపించి వాటిగురించి వివరించారు. ఆఖరిగా వాకీ టాకీ పనిచేసే విధానం వివరించి పిల్లలతో మాట్లాడించటం జరిగిందని స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు సాయి ప్రసాద్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ పిచేశ్వరరావు, నాగమల్లేశ్వర రావు,సురేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్, మరియు పోలీస్ వారి విధివిధానాలు తెలుసుకున్నదకు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచి, ధన్యవాదములు తెలియజేశారు.

## పూర్ణకుంభంతో స్వాగతం పలికిన శ్రీ మారెమ్మ దేవాలయం ఆలయ పూజారులు







**విస్సన్నపేట,మార్చి 6 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని శ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయానికి విచ్చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)కు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలను పొందారు. ఆలయ చైర్మన్ టి శ్రీనివాసరావు, పుట్రేల గ్రామ పార్టీ అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, ధనుంజయ్, కలగర గ్రామా టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజా, పి రమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత విసన్నపేట మండల టిడిపి కార్యాలయం వద్ద ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లను మండల పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, మండల మాజీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు,ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను), గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంగల శ్రీనివాసరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఏ శివ బాజీ తదితరులతో కలిసి అందజేశారు. విస్సన్నపేటలో రాయల కిట్టు మామిడి ఎగుమతి మండి ని ప్రారంభించారు. పుట్రేల గ్రామంలో గ్రామ టిడిపి అధ్యక్షులు అరిగే శ్రీనివాసరావు, కార్యకర్తలతో మాట్లాడి గ్రామ సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. రక్షిత మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని రహదారులు విద్యుత్ శానిటేషన్ తదితర సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకుంటామన్నారు. తాను మార్చి మాసంలో పుట్నాల మారిమ్మ అమ్మవారి తిరునాళ్లకు వస్తానని అత్యధిక శాతం సమస్యలను ఇప్పటినుండే పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టా ఉన్నట్లు చెప్పారు. ఎప్పటినుంచో మారెమ్మ అమ్మవారి దర్శనానికి రావాలని అనుకున్నానని ఇప్పటికి అమ్మవారి దర్శన భాగ్యం లభించింది అని అమ్మ వారి ఆశీస్సులతో పుట్రేల గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అత్యధిక ఓటు శాతం అందించారని ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు తలెత్తే డ్రైనేజీ తదితర సమస్యలను ట్రస్ట్ బోర్డ్ సభ్యులు నా దృష్టికి తీసుకురావడంతో ఆంధ్రా నుంచే కాకుండా తెలంగాణ నుంచి కూడా అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తు ఉండటంతో గురువారం,ఆదివారం రెండు రోజులు వేలాదిమంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం తీర్థ ప్రసాదాలు అందుకోవటం అనాదిగా జరుగుతున్నందున మరింత సౌకర్యాలు కల్పించే లక్ష్యంగా అధికారులతో మాట్లాడతానని ఎంపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్టు సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ , తిరువూరు ఏఎంసి వైస్ చైర్మన్ కె.వి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు ఆకుల రాద, జిల్లా మహిళా నాయకురాలు నాదెళ్ల నాగమణి, జనసేన జిల్లా నాయకులు అడపా శ్రీనివాసరావు, విస్సన్నపేట సహకార సంఘ అధ్యక్షులు కే బద్రీనాథ్, మాజీ ఎంపీపీ ముత్తం శెట్టి వెంకటేశ్వరరావు, పి రాంబాబు అశోక్, వంశీ,ఆలయ ఈవో వి డి డి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మార్చి 6 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా వివిధ పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పనులను శుక్రవారం జిల్లా కలెక్టరు షణ్మోహన్.. జాయింట్ కలెక్టరు అపూర్వ భరత్ తో కలిసి పరిశీలించారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని కాకినాడ -- సామర్లకోట కెనాల్ రోడ్ ఇంద్రపాలెం, ప్రతాప్ నగర్ జంక్షన్ మీదుగా సామర్లకోట, పెద్దాపురం,పిఠాపురం మండలం కుమారపురం, గొల్లప్రోలు పట్టణాల్లో రోడ్డుకు ఇరువైపులా ప్రదేశాలను శుభ్రపరిచేలా చేపట్టిన పారిశుధ్య పనులు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పట్టణాల్లోకి ప్రవేశించే మార్గాలకు మీరు ప్రక్కల ఎప్పటి నుంచో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలు, ఇతర వ్యర్థాలను తొలగిస్తున్న పనులను పరిశీలించారు. అధికారంతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకు న్నారు. కొన్నిచోట్ల పారిశుధ్య పనుల్లో పురోగతి కనబడకపోవడంతో జిల్లా కలెక్టరు సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పట్టణ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే ఉద్దేశంతో జిల్లాలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను చేపట్టడం జరిగిందన్నారు. ఈ పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డుకు ఇరుపక్కల చెత్త పేరుకుపోకుండా తరచూ శుభ్రపరిచేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పట్టణాల్లో శుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు చేపట్టిన ఈ పారిశుధ్య పనులు వేగవంతం చేసి పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ పారిశుధ్య పనుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటరావు, ఎంహెచ్వో డా.పృధ్వీచరణ్, సామర్లకోట, పెద్దాపురం,పిఠాపురం, గొల్లప్రోలు పురపాలక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరవల్లి హైస్కూల్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్ ఐ, డి వై ఈ ఓ, ఎం ఈ ఓ, స్కూల్ ప్రిన్సిపాల్



**హనుమాన్ జంక్షన్, మార్చి 6 (వార్తాప్రభ) :** ఇటీవల ది. 26.02.2026 తేదీన, వీరవల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు పాఠశాలలోని ల్యాబ్ అసిస్టెంట్ (బోధనేతర సిబ్బంది) పై చేతులతో దాడి చేసిన్నారు . అదే రోజు, పాఠశాల ఉపాధ్యాయులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. తదనంతరం, ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియా మరియు ఇంటర్నెట్‌లో పెట్టడం వలన , ప్రజల దృష్టి ఈ విషయంపైకి ఆకర్షించింది. సమస్య యొక్క తీవ్రత దృష్ట్యా, 05.03.2026 తేదీ న, జిల్లా విద్యా అధికారి (డీఈవో) వీరవల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి, వాస్తవాలను తెలుసుకోవడానికి ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు సంఘటనలో పాల్గొన్న విద్యార్థులతో విచారణ నిర్వహించారు. జిల్లా విద్యా అధికారి (డీఈవో) కృష్ణ జిల్లా , వారి సూచనల మేరకు, ఈరోజు వీరవల్లి పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ , మండల విద్యా అధికారి మరియు వీరవల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వారు కలిసి వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో ముగ్గురు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కౌన్సెలింగ్ సమయంలో, విద్యార్థులకు క్రమశిక్షణ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పట్ల గౌరవం మరియు విద్యా సంస్థలలో సరైన ప్రవర్తన యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియపరిచారు. ఈ సందర్భంగా సంబంధిత తల్లిదండ్రులు, తమ పిల్లల భవిష్యత్ , ప్రవర్తన మరియు క్రమశిక్షణకు పూర్తి బాధ్యత వహిస్తామని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూస్తామని పేర్కొంటూ బాండ్ పై సంతకం చేశారు. విద్యాశాఖ మరియు పోలీస్ శాఖ వారు విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు విద్యాసంస్థల్లో క్రమశిక్షణ పాటిస్తూ ఉపాధ్యాయులు మరియు సిబ్బందిని గౌరవించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా వుండాలి అని కౌన్సెలింగ్ నిర్వహించారు.

## నేషనల్ నేషనల్ స్కాలర్‌షిప్లకు ఎంపికైన చందాపురం విద్యార్థులు



**నందిగామ,మార్చి 6 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని చందాపురం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల 2025 నేషనల్మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ కు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అట్లూరి రాజశేఖర్ శుక్రవారం తెలిపారు.మాదుగుల జెస్సి, పిల్లి శ్రావ్య, మాదుగుల అన్వేష్ ప్రతి సంవత్సరం ఒక్కొక్క విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్కాలర్షిప్ అందజేస్తుందని హెచ్ఎం రాజశేఖర్ తెలిపారు. స్కాలర్షిప్ కు ఎంపికైన ముగ్గురు విద్యార్థులను ఉపాధ్యాయులు కొత్త నాగలక్ష్మి, కర్రీ లక్ష్మీనారాయణ, పగడం వెంకటేశ్వర్లు, రాజేంద్ర బాబు, విజయ్ కుమార్ విద్యార్థులు అభినందనలు వ్యక్తం చేశారు.

## దేవస్థానం నిర్మాణమునకు 50 వేల రూపాయలు విరాళం అందించిన పొట్లూరి వెంకటేశ్వరరావు దంపతులు



**హనుమాన్ జంక్షన్,మార్చి 6 (వార్తాప్రభ) :** స్వామియే శరణమయ్యప్ప బాపులపాడు గ్రామంలో నూతనముగా నిర్మితమవుతున్న శ్రీ హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానం నిర్మాణమునకు బాపులపాడు గ్రామ వాస్తవ్యులు పొట్లూరి వెంకటేశ్వరరావు, శ్రీమతి శ్రీశైల దంపతులు వారి కుమారుడు శ్రీరామమూర్తి , శ్రీమతి కుసుమ దంపతులు 50 వేల రూపాయలు విరాళంగా అందించారు. వారిని వారి కుటుంబాన్ని శ్రీ హరిహరసుత శ్రీ అయ్యప్ప స్వామి వారు ఎల్లవేళలా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికీ 5 లక్షలు విలువ చేసే 33 గ్రాములు బంగారం విరాళం..



**పెనుగంచిప్రోలు,మార్చి 6 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ ఎల్బీనగర్ వాస్తవ్యులు చిన్నం యాగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు చిన్నం నరేష్ , వారి అల్లుడు తెల్ల మేకల శ్రీను కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని భక్తితో పూజలు నిర్వహించి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి సూచనల మేరకు శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి సుమారు 5 లక్షలు విలువచేసే 33 గ్రాముల బంగారం వస్తువులను విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి నల్లూరి వెంకటేశ్వరావు, ఆలయ తనిఖీ దారు పోలంగి లక్ష్మినవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## నేటి నుంచి ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు,మార్చి 6 (వార్తాప్రభ) :** గుడ్లవల్లేరులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్లు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పొరేట్, మల్టీ స్పెషాలటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా నగర ప్రక్షాళన!!

- 99 రోజుల షెడ్యూల్ సిద్ధం
- నగరంలో 2కే, 5కే రన్
- ప్రజల్లో చైతన్యం నింపడమే ధ్యేయం
- వార్డు అధికారులకు కఠిన ఆదేశాలు
- ప్రతిరోజూ పురోగతి నివేదిక తప్పనిసరి
- మేయర్ మహంకాళి స్వామి




పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)రామగుండం నగరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు వార్డుల వారీగా రోజువారీ షెడ్యూల్‌ను రూపొందించినట్లు మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో జరిగిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ.....ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్యాలయంలోని పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేస్తామని వెల్లడించారు. సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా రోడ్లు, కూడళ్ల శుభ్రత, మురుగు కాలువల పూడికతీత, స్వచ్ఛ వాహనాల మరమ్మత్తులు అలాగే గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల క్లియరెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2కే, 5కే రన్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని, ప్రతి కార్పొరేటర్ తమ డివిజన్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. వార్డు అధికారులు ప్రతిరోజూ పురోగతి నివేదికలను సమర్పించాలని, డివిజన్లలో గుర్తించిన సమస్యల ఆధారంగా ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేస్తామని మేయర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# "ఉమేన్స్ కోసం ప్రత్యేక థీమ్ పార్క్"

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి .**



ఎల్బీనగర్/వార్తప్రభ( మార్చి 6):ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్‌లో మహిళల కోసం నిర్మిస్తున్న ప్రత్యేక థీమ్ పార్క్ పనులు చివరి దశకు చేరుకున్నాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. ఎన్జీవోస్ కాలనీ, సచివాలయ నగర్ కాలనీ నర్సరీ పార్కులో రూ.2.70 కోట్ల వ్యయంతో రూపొందిస్తున్న ఈ పార్కును ఆయన పరిశీలించారు.పచ్చదనంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న ఈ పార్కులో వాకింగ్ ట్రాక్,బెంచీలు, మహిళల కోసం యోగా,కరాటే, మెడిటేషన్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు.చిన్నారుల కోసం క్రీడా పరికరాలు,మహిళల కోసం ఓపెన్ జిమ్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పార్కులో మహిళలు మరియు చిన్నపిల్లలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ భారస అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికకానున్న వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ నేత డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, మార్చ్6 (వార్తాప్రభ): కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసి, ఏకగ్రీవం కానున్న వేం నరేందర్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుభాకాంక్షలు తెలిపా రు. పార్టీ అధిష్టానం రాజ్యసభకు అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారధిగా ఉండి, ప్రతి కార్యకర్త సమస్యలను తెలుసుకుంటు సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉండి, అహర్నిశలు కష్టపడ్డా సరైన వ్యక్తికి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు.

### ఈరోజు ఎల్బీనగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో పవర్ కట్. సరూర్ నగర్ డిఈ ఫర్హాత్ అలీ.

ఎల్బీనగర్ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) విద్యుత్ లైన్ల నిర్వహణ (లైన్ మెయింటెనెన్స్) పనుల కారణంగా ఈరోజు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు డి ఈ ఫర్హాత్ అలీ తెలిపారు. 11 కేవీ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ సమయాల్లో పవర్ కట్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హుడా సాయినగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు, ఎల్బీనగర్ (ఆటోనగర్ ఎస్ఎస్) మరియు సిరిస్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.అలాగే సౌత్ ఎండ్ పార్క్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు, హనుమాన్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12:30 నుంచి 2:30 గంటల వరకు విద్యుత్ నిలిపివేత ఉంటుంది.సాయినగర్ (హనుమాన్ నగర్ ఎస్-ఎస్) ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, శివాలయం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కమలానగర్ (కొత్తపేట) ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు, సీతారాంపురం ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి 4:30 గంటల వరకు పవర్ కట్ అమల్లో ఉంటుంది.అలాగే అష్టలక్ష్మి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు, లక్ష్మీనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. విద్యుత్ లైన్ల మరమ్మతులు, నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని డిఈ తెలిపారు.

# న్యాయవాదుల పోరాటం!!

- హోరెత్తుతున్న నిరసన సెగ
- సీఐ ఇంద్రసేనారెడ్డిని తొలగించాల్సిందే
- బీజేపీ నేత కందుల సంధ్యారాణి




పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)గోదావరిఖనిలో సీఐ ఇంద్రసేనారెడ్డి న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడికి ప్రయత్నించారని ఆరోపిస్తూ బార్ అసోసియేషన్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. ఈ దీక్షా శిబిరాన్ని బీజేపీ రామగుండం ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించి, న్యాయవాదుల పోరాటానికి తమ పూర్తి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...... సీఐ ఇంద్రసేనారెడ్డి హిట్లర్‌లా వ్యవహరిస్తున్నారని, ఇటీవల కార్పొరేషన్ ఎన్నికల సమయంలోనూ, కూల్చివేతల వేళ కూడా ప్రజలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశారని ఆరోపించారు. సీఐ తీరుపై తమ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని, తక్షణమే ఆయనను విధుల నుంచి తప్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ, భూమయ్య, అపర్ణ, వీరేశం, రాజ్ కుమార్, జక్కన బాలు తదితరులు పాల్గొని న్యాయవాదులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ప్రజా సేవలో సమన్వయమే కీలకం!!

- 99 రోజుల ప్రణాళికతో అభివృద్ధికి బాటలు
- పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి
- స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుతాం
- మహిళా సాధికారతకు పెద్దపీట
- సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థిక తోడ్పాటు
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్









పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"ను రూపొందించిందని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ.......ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి పనులు సకాలంలో పూర్తవుతాయని స్పష్టం చేశారు. మార్చి 6 నుండి 15 వరకు నిర్వహించే స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని, నగర పారిశుధ్యంపై వార్డు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అధికారులు మెరుగ్గా పనిచేస్తే ప్రజా ప్రతినిధులపై భారం తగ్గడమే కాకుండా, ప్రజలకు మేలు చేయాలన్న ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ వంటి సంస్థలను, వాలంటీర్లను, విద్యార్థులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి రామగుండాన్ని ఆదర్శవంతమైన స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దాలని కోరారు. నిధుల సమీకరణ తన బాధ్యతని భరోసా ఇస్తూ, మహిళా సాధికారత కోసం సబ్సిడీ రుణాలు మంజూరు చేయించి వారి ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడతామని ఎమ్మెల్యే ప్రకటించారు.

# ఖనిలో మేడిపండు జర్నలిజం!!

- పైన పటారం.. లోన లొటారం
- ప్రజాపక్షం కాదు.. పైసా పక్షం
- అక్షర సేద్యం కాదు.. అక్రమ వేట
- జోకుడు వార్తలే ప్రాధాన్యం
- ప్రజా సమస్యలకు అంటరానితనం
- సమస్యలు గాలికి.. స్వలాభమే ఊపిరికి
- అమ్ముడుపోయిన ఆ....జర్నలిస్టులు
- విభజించి దోచుకో ఏరియాల వారీగా గుత్తాధిపత్యం




పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి) గోదావరిఖనిలో జర్నలిజం ముసుగులో కొందరు సాగిస్తున్న అరాచకాలు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టుగా మారాయి. ప్రజా సమస్యలు పరిష్కరించడం పక్కన పెట్టి, కేవలం స్వలాభం కోసమే కలం పట్టిన ఈ అమ్ముడుపోయిన ఆ....జర్నలిస్టులకు సామాన్యుడి కష్టాలు అస్సలు వినిపించవు, కనిపించవు. మున్సిపల్ వ్యవహారాలు ఒకరు, సింగరేణి లావాదేవీలు మరొకరు, ప్రభుత్వ ఆసుపత్రి అక్రమాలు ఇంకొకరు అన్నట్టుగా ఏరియాలను పంచుకుని మరీ గుత్తాధిపత్యం చలాయిస్తూ, కేవలం పెయిడ్ వార్తలకే ప్రాధాన్యతనిస్తున్నారు. అధికారుల లోపాలను ఎత్తిచూపాల్సింది పోయి, వారిని ప్రసన్నం చేసుకునే జోకుడు వార్తలతో పేజీలు నింపేస్తూ నైతిక విలువలను గాలికి వదిలేశారు. బయటకి నీతులు చెప్తూ.....పెద్ద రిపోర్టర్లుగా చెలామణి అవుతూ, సమాజం కోసం తపిస్తున్నట్టు నటిస్తున్న వీరి తీరు మేడి పండు చూడు మేలిమై యుండును.....పొట్ట విప్పి చూడు పురుగులుండును అన్న చందంగా తయారైంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న కనీస ఇబ్బందులను పట్టించుకోకుండా, కేవలం తమ జేబులు నింపుకునే వార్తలను మాత్రమే హైలైట్ చేస్తూ రిపోర్టింగ్ వృత్తికి కళంకం తెస్తున్నారు. నిజమైన వార్తా కథనాలను తొక్కేస్తూ, అబద్ధపు ప్రచారాలతో మేకవన్నె పులుల్లా తిరుగుతున్న వీరి నిజస్వరూపం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తిని వ్యాపారంగా మార్చేసి, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ సాగిస్తున్న ఈ దందా ప్రజాస్వామ్యానికి శాపంగా మారింది.

# ఓవర్‌లోడ్‌తో బూడిద లారీలు రోడ్డెక్కాయి.

**- ఓవర్‌లోడ్‌తో రాత్రి పగలు వేళల్లో రవాణా - ఒక్కో లారీలో 50 నుంచి 60 టన్నుల బూడిద తరలింపు - రోడ్డుపై పడుతున్న బూడిదతో వాహనదారుల ఇక్కట్లు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం, ఓవర్‌లోడ్‌తో బూడిద లారీలు రోడ్డెక్కాయి. ఓవర్‌లోడ్‌తో బూడిద తరలింపుపై పెద్ద ఎత్తున ప్రజల నుంచి అధికారులపై విమర్శలు వినిపిస్తున్నాయి ఓవర్ లోడ్ తో బూడిదను తరలించడం ప్రారంభించారు. అధికారుల కళ్లు గప్పి రాత్రి పగలు యథేచ్ఛగా ఓవర్‌లోడ్‌తో బూడిదను తరలిస్తున్నారు. మార్గమధ్యలో లారీల నుంచి తెప్పలుతెప్పలుగా రాలుతున్న బూడిద రహదారిపై వెళుతున్న వాహనదారుల కళ్లల్లో పడుతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాద్రి జిల్లాలో బూడిదను తరలించుకుపోతున్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో పెద్దఎత్తున బూడిదను వాడుతున్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే(జాతీయ రహదారులు)ల నిర్మాణంలో బాటమ్ యాష్‌ను వాడాలని నిర్దేశించింది. ఆ మేరకు ఎక్కడైతే జాతీయ రహదారులను నిర్మిస్తున్నారో, దానికి సమీపంలోని పవర్ ప్లాంట్‌ల నుంచి ఉచితంగా బాటమ్ యాష్‌ను తీసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. దీంతో ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేల నిర్మాణాల కోసం జిల్లాలోని కేటీపీఎస్ యాష్ పాండ్ నుంచి గత కొద్దికాలం నుంచి బూడిదను తరలిస్తున్నారు. పెద్ద పెద్ద లారీల్లో బూడిదను తరలిస్తున్నారు. ఒక్కో లారీలో నిబంధనలకు విరుద్ధంగా 50 నుంచి 60 టన్నుల వరకు బూడిదను తరలిస్తున్నారు. రవాణా చార్జీల భారాన్ని తగ్గించుకునేందుకు లారీల వాహనాల బాడీని మరింత ఎత్తుకు పెంచి వాటి సామర్థ్యానికి మించి ఒక్కో లారీలో 20 నుంచి 30 టన్నుల బూడిదను అదనంగా తీసుకవెళుతున్నారు.

**కొద్ది రోజుల నుంచి..** బూడిదను నేషనల్ హైవే కోసం బూడిదను ఉచితంగానే ఇస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్లు మాత్రం ఓవర్ లోడ్‌తో తరలిస్తున్నారు. మూడు వాహనాల్లో తరలించే బూడిదను రెండు వాహనాల్లోనే తరలిస్తున్నారు. దీంతో రోడ్లపై తీవ్ర భారం పడుతున్నది. స్పీడ్ బ్రేకర్లు, బొందలు, రోడ్లు దెబ్బతిన్న చోట్ల బూడిద వాహనాల్లోంచి తెప్పలుతెప్పలుగా పడుతున్నది. దీంతో ఆ బూడిద అంత గాలికి లేచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర లారీలు, వ్యాన్లు, బస్సుడ్రైవర్ల కళ్లలో పడుతుండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడక్కడా చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరిగాయి. దీంతో ఓవర్‌లోడ్‌పై పెద్ద ఎత్తున ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు వాహనాలను నిలిపిన చోట కూడా రోడ్డుపై బూడిద పడుతున్నది. ఓవర్‌లోడ్ తో నిబంధనలకు విరుద్ధంగా తోలుతున్న లారీలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు

# వార్తా ప్రభ హైదరాబాద్

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



ఎల్బీనగర్/వార్తప్రభ(మార్చి 6):శుక్రవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాడ్గుల మండలం సుద్దపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులకు ఆశీర్వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గం మరియు మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ కు బానిసై యువకుడు ఆత్మహత్య.



కూకట్ పల్లి, మార్చ్6 (వార్తాప్రభ): ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల మోజు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది.అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఓ వ్యక్తి మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది.గత తొమ్మిదేళ్లుగా కూకట్‌పల్లిలోని వివేకానందనగర్ లోని ప్రేమ నిలయం లో వెంకటేశ్వర రెడ్డి (37) తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నారు. ఆయన ఒక స్టాఫ్ నర్సు గా ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.కొంతకాలంగా వెంకటేశ్వర రెడ్డి ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు బానిసయ్యారు.ఈ క్రమంలో భారీగా నగదును పందెంలో పెట్టి నష్టపోయారు. పోగొట్టుకున్న డబ్బును తిరిగి రాబట్టుకునే ప్రయత్నంలో మరిన్ని అప్పులు చేసినట్లు తెలుస్తోంది. సుమారు 15లక్షల రూపాయల అప్పు కావడం ఆర్థిక ఇబ్బందులు పెరగడం, చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఘటన పై కూకట్ పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## దోమల పెంపుకు కారణం అవుతున్న మురికి కుంటలను తక్షణమే శుభ్రపరచాలి.

**మున్సిపల్ అధికారులని కోరిన బి.జె.పి. నాయకులు గణేష్ ముదిరాజ్**




శేరిలింగంపల్లి,మార్చి,6 (వార్తాప్రభ):మియాపూర్ డివిజన్‌లో పెరుగుతున్న దోమల సమస్యను నివారించేందుకు "లెట్స్ ఎరాడికేట్ మస్కిటోస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకుడు గణేష్ ముదిరాజ్ మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కాలనీ పరిసరాలను పరిశీలించారు.దోమల పెరుగుదలకు కారణమవుతున్న నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. కాలనీవాసులు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దోమల నిర్మూలన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని అధికారులను కోరారు.ప్రజల సహకారంతోనే దోమల సమస్యను పూర్తిగా నివారించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మహేష్ (ఫీల్డ్ అసిస్టెంట్),బాలు గౌడ్,సారా రాము, గుండె శంకరయ్య తదితరులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తవుతున్నాయి

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,మార్చి 6 (వార్తాప్రభ): శేరిలింగంపల్లి డివిజన్‌లోని గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం.2లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసిన అనంతరం ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని సీసీ రోడ్డు పనులను త్వరలో ప్రారంభించి పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఏఈ నిఖిల్, వాటర్ వర్క్స్ మేనేజర్ సందీప్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్,అఫ్జల్, గడ్డ సదానంద్,శివ,గడ్డ గణేష్, రహీం, ప్రవీణ్ తదితరులు, స్థానికవాసులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## యుద్ధంలో అమెరికా ఏఐ గాడితప్పిందా?..

### ఏఐ మిస్టేక్ వలన చిన్న పిల్లలు చనిపోయారు..

: సాంకేతికత ఎంత అభివృద్ధి చెందుతున్నదో... అంతే ప్రమాదకరంగా కూడా మారుతుందనే అనుమానాలు తాజాగా మరోసారి తలెత్తాయి. ఆధునిక యుద్ధాల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ) కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ.. అదే టెక్నాలజీ తప్పు నిర్ణయాలు తీసుకుంటే అమాయక ప్రాణాలు బలవుతాయని తాజా ఘటన చర్చకు దారి తీసింది. ఇరాన్‌పై అమెరికా చేపట్టిన దాడుల్లో ఏఐ వ్యవస్థ కారణంగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయారనే అనుమానాలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఇరాన్‌కు సంబంధించిన కొన్ని వ్యూహాత్మక ప్రాంతాలపై అమెరికా మిలిటరీ భారీ స్థాయిలో దాడులు నిర్వహించింది. ఈ దాడుల ప్రణాళికలో అత్యాధునిక ఏఐ సిస్టమ్ అయిన "మేవెన్ స్మార్ట్ సిస్టమ్" కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధారణంగా ఒక సైనిక దాడికి లక్ష్యాలను గుర్తించడం.. సమాచారం సేకరించడం, వాటిని విశ్లేషించడం వంటి ప్రక్రియలకు రోజులు లేదా వారాలు పట్టే అవకాశం ఉంటుంది. అయితే ఈసారి ఏఐ సాంకేతికత వాడడంతో కేవలం 12 గంటల్లోనే 900కుపైగా లక్ష్యాలను గుర్తించి దాడి ప్రణాళికను రూపొందించగలిగింది. ! ఈ మేవెన్ సిస్టమ్ ఉపగ్రహాలు, డ్రోన్లు, గూఢచారి నివేదికలు, కమ్యూనికేషన్ డేటా వంటి 150కుపైగా వనరుల నుంచి రహస్య సమాచారాన్ని సేకరించి క్షణాల్లో విశ్లేషిస్తుంది. ఆ డేటా ఆధారంగా శత్రు స్థావరాలు, ఆయుధ గోదాములు, కమాండ్ కేంద్రాలను గుర్తించి మిలిటరీకి సూచనలు ఇస్తుంది. దీంతో దాడుల వేగం పెరిగింది. అయితే ఇదే సమయంలో ఒక కీలక సమస్య కూడా వెలుగులోకి వచ్చింది. కొన్ని లక్ష్యాలపై దాడి జరిపిన తర్వాత అక్కడ సైనిక స్థావరాలు కాకుండా పౌర ప్రాంతాలు ఉండటం గుర్తించినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ లోని ఒక స్కూల్‌పై జరిగిన దాడిలో 160 మందికి పైగా చిన్న పిల్లలు మృతి చెందడంతో ఈ లక్ష్యాన్ని గుర్తించడంలో ఏఐ పాత లేదా తప్పు డేటాను ఆధారంగా తీసుకుని ఉండొచ్చనే అనుమానం వ్యక్తమవుతోందిఏఐ వ్యవస్థలు ఎంత వేగంగా పనిచేసినా, వాటి నిర్ణయాలు పూర్తిగా ఖచ్చితంగా ఉండవని నిపుణులు చెబుతున్నారు. ఒకసారి తప్పు సమాచారం అందితే అది పెద్ద మానవీయ విషాదాలకు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే యుద్ధాల్లో ఏఐ వినియోగం పై కఠిన నియంత్రణలు ఉండాలని పలువురు అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటన నేపథ్యంలో "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యుద్ధాలు" అనే అంశంపై ప్రపంచవ్యాప్తంగా మళ్లీ చర్చ మొదలైంది. టెక్నాలజీ మానవాళికి సహాయం చేయాల్సిన సమయంలో అదే టెక్నాలజీ తప్పిదాలు అమాయకుల ప్రాణాలను బలితీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇకపై యుద్ధ నిర్ణయాల్లో ఏఐకు ఎంతవరకు అధికారం ఇవ్వాలి? చివరి నిర్ణయం మాత్రం మనుషుల చేతుల్లోనే ఉండాలా? అనే ప్రశ్నలు ఇప్పుడు మరింత బలంగా వినిపిస్తున్నాయి.

## స్వయం ఉపాధి.. సాధికారతకు బలమైన పునాది

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఇబ్రహీంపట్నం, మార్చి 06 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేస్తే కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా బలమైన పునాది ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం, కిలేశపురంలో పి.ఉమ అనే మహిళ .. పీఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ స్కీమ్ (పీఎంఎఫ్ఎంఈ) పథకం చేయూతతో ఇప్పటికే ఒక ఎద్దు గానుగ యూనిట్‌ను ప్రారంభించగా మరో యూనిట్ ను కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధిస్తే ఒక కుటుంబం బలపడుతుంది; మహిళల సమూహం ముందుకు వస్తే సమాజం బలపడుతుంది.. అని తెలిపారు. స్వయం ఉపాధి మహిళలకు కేవలం ఆదాయ వనరు మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని ఇచ్చే మార్గం అని పేర్కొన్నారు. మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల ద్వారా మహిళలకు శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాలను వినియోగించుకుని మహిళలు చిన్న వ్యాపారాలు, హస్తకళలు, ఆహార పదార్థాల తయారీ, సేవా రంగాలలో అడుగుపెట్టి తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ లక్ష్మీశ.. నీతి ఆయోగ్ అధికారి రాధికా ములేతో కలిసి జూపూడిలో పర్యటించారు. స్థానిక కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వివరించారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం - సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా రాధికా ములే జిల్లాలో పర్యటిస్తున్నారు. ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలాల్లో వివిధ ప్రగతి సూచికల్లో పురోగతిని పరిశీలించారు.కార్యక్రమంలో డీఆర్ డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## పూజింపబడాలి మహిళలు



ఇంటిలోన మహిళలు
మింటిలోని తారకలు
వారుంటే కళకళ
సెలయేరుల గలగల
ఇంటికి ఆధారము
సొగసుల మందారము
మహిళామణులు మహిలో
తొలి స్థానం ఘనతలో
ఇంతులకు ఇవ్వాలి
ఇలలో అగ్రస్థానము
జరగాలి వారికిలను
తప్పక సమన్యాయము
వెలుగుతున్న దివ్వెలు
వసుధలోన వనితలు
వారుంటే లోకము
సదనంలో నాకము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ మహాకుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం





**విజయవాడ పశ్చిమ మార్చి 6, (వార్తా ప్రభ ప్రతినిధి)**అమ్మలగన్న అమ్మ, ఇంద్రకీలాద్రి నివాసిని శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ద్వాదశ వార్షిక (12 ఏళ్లకు ఒకసారి జరిగే) మహాకుంభాభిషేక మహోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ అత్యంత పవిత్రమైన ఆగమ శాస్త్రోక్త కార్యక్రమం, వేదమంత్రోచ్ఛారణలు మరియు భక్తిశ్రద్ధల మధ్య శుక్రవారం ఉదయం మొదలైంది.మొదటి రోజు జరిగిన ప్రధాన కార్యక్రమాల్లో భాగంగాఉదయం 7:00 గంటలకు శ్రీ కనక దుర్గా నగర్ ప్రవేశద్వారం నుండి వేద పండితులు, అర్చకులు పవిత్ర కలశాలను తీసుకుని, ఇంద్రకీలాద్రికి చేరుకునే 'కలశ ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది.ఉదయం 8:00 గంటలకు యాగశాల ప్రవేశం, గణపతి పూజ, పుణ్యాహవాచనం మరియు దీక్షాధారణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం 4:00 గంటలకు: సాయంత్రం వేళ అంకురార్పణ కార్యక్రమంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను తలపించేలా ఆచారాలు జరిగాయి.సాయంత్రం 7:00 గంటలకు: మొదటి రోజు కార్యక్రమాలు మంత్రపుష్పం, మూల మంత్ర హవనంతో ముగిశాయి.

**ఊరేగింపులో ప్రముఖులు:** ఈ చారిత్రాత్మక ఊరేగింపులో దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో సీనా నాయక్ , స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని, అమ్మవారికి కలశ సమర్పణ చేశారు.

**అధికారుల వివరణ** ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) మరియు ఈవో సీనా నాయక్ మాట్లాడుతూ.. మహాకుంభాభిషేకం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి పర్యవేక్షణలో, ఆగమ శాస్త్ర ప్రకారం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు భక్తులను కోరారు. మార్చి 8న ప్రధాన కుంభాభిషేకం ఉదయం 9:34 గంటలకు జరగనుందని ఆలయ అధికారులు తెలిపారు

## మహా కుంభాభిషేకం ఉత్సవాలకు డ్రోన్లతో పర్యవేక్షిస్తూ విఎంసి వసతుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మహా కుంభాభిషేకం ఉత్సవాలకు డ్రోన్లతో పర్యవేక్షిస్తూ విఎంసి వసతుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వినాయకుని గుడి, కెనాల్ రోడ్, సీతమ్మవారి పాదాలు, కృష్ణవేణి ఘాట్, పున్నమి ఘాట్, భవాని ఘాట్, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు, విజయవాడ నగరపాలక సంస్థ కల్పించే వసతుల్లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, త్రాగునీటి సరఫరా లో ఎటువంటి లోపం లేకుండా నిరంతరం స్టాక్ పాయింట్ల నుండి త్రాగునీటి పాయింట్లకు సరఫరా అయ్యేటట్టు అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని వాడుక నీరు నిరంతరం అందుబాటులో ఉండాలని ప్రజలకు ఎటువంటి లోటు లేకుండా అన్ని వసతులు కలిగి ఉండాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం డ్రోన్లతో అధికారులు పర్యవేక్షిస్తూ పారిశుద్ధ నిర్వహణలో కానీ విజయవాడ నగరపాలక సంస్థ కల్పించే వసతుల్లో కానీ ఏమాత్రం లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. విఎంసి కమాండ్ కంట్రోల్ రూమ్ లో స్టాక్ పాయింట్ లలో ఎప్పటికప్పుడు నివేదిక తీసుకుని, దాని తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని, అమ్మవారి దర్శనంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్ కేబీఎన్






**విజయవాడ పశ్చిమ, ఫిబ్రవరి 6 :-(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా యూనివర్సిటీ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మహిళ హ్యాండ్ బాల్ పోటీలు కేబీఎన్ కళాశాల వ్యాయామ విభాగం నిర్వహణలో ఆ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగిందని ఈ పోటీల్లో తమ కళాశాల యూనివర్సిటీ ఛాంపియన్లుగా విన్నర్స్ కంపెనీ కైవసం చేసుకోవటం ఆనందంగా ఉందని కే బి ఎన్ కళాశాల ప్రిన్సిపాల్, టోర్నమెంట్ చైర్మన్ డాక్టర్ జి. కృష్ణవేణి చెప్పారు. తమ కళాశాల హ్యాండ్ బాల్ పోటీల్లో 12సార్లు వరుస ఛాంపియన్షిప్ లను కైవసం చేసుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలియజేశారు. బుధ, గురువారం నిర్వహించిన ఈ పోటీలను ఎస్కే పి వి వి హిందూ హై స్కూల్ విద్యాసంస్థల కార్యనిర్వాహణాధికారి డాక్టర్ వి నారాయణ రావుతో కలిసి విద్యార్థులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఇందులో భాగంగా తమ కళాశాల మొదటగా లీగ్ పోటీలో విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (నున్న ) పై 14 బి2 గోల్స్ ఆదిక్యతతో విజయం సాధించారు, రెండవ లీగల్, స్టెల్లా కాలేజ్ (విజయవాడ) పై 18బి00. గోల్స్ ఆధిక్యతతో విజయం సాధించిన కే బి ఎన్ జట్టు ఫైనల్లో సిద్ధార్థ మహిళ కళాశాల జట్టుపై 14బి00 ఆదిక్యతతో యూనివర్సిటీ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నదని ఆమె తెలిపారు. ద్వితీయ స్థానం విజయ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (నున్న) సాధించగా, తృతీయ స్థానాన్ని సిద్ధార్థ మహిళ కళాశాల జట్టు సాధించినట్లు తెలిపారు.

**బహుమతి ప్రదానం** బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇగ్నో రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె సుమలత చేతుల మీదగా విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తూ హ్యాండ్ బాల్ క్రీడలో కేబీఎన్ కళాశాలకు ప్రత్యేక స్థానం ఉన్నదని కొనయాడారు. ఆంధ్రప్రదేశ్ ఉత్తమ క్రీడాకారిణి గా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న కేబీఎన్ కళాశాల విద్యార్థిని బోయి సత్య ని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వీరిని తయారుచేసిన క్రీడా విభాగాధిపతి డి. హేమచంద్రరావుని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్, యూనివర్సిటీ సెలక్షన్ కమిటీ మెంబర్స్, అధ్యాపక సిబ్బంది తదితరులు విజేతలకు అభినందనలు తెలియజేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టరు డీకే బాలాజీ.



**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈనెల 8 వ తేదీన అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహణ ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 8 వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి సమావేశం తో పాటు నియోజకవర్గాల వారీగా ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఆ అధికారి స్థానిక ప్రజాప్రతితులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో డిఆర్డిఏ ఏపిఎం లు, పోలీసులతో సమన్వయం చేసుకొని సజావుగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయాలన్నారు ముఖ్యంగా మహిళ వ్యాపారవేత్తలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శనశాలలు కూడా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళా శిశు సంక్షేమ శాఖ హెల్ప్ లైన్ 112 టోల్ ఫ్రీ సర్వీసు, గృహహింస, వన్ స్టాప్ సెంటర్, బాల్యవివాహాల నిరోధక చట్టం తదితర అంశాలతో కూడిన ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పోలీస్ శాఖ ముఖ్యంగా శక్తి టీం, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలన్నారు.ఎస్ సి., ఎస్టి, బీసీ మైనారిటీ సంక్షేమ శాఖల రుణాలకు సంబంధించి ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయాలన్నారు.బాగా వ్యాపారం చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న మహిళ వ్యాపారవేత్తలను వేదిక పైకి ఆహ్వానించి వారి విజయ గాధలను వివరించి వారికి ప్రశంసా పత్రం కూడా అందజేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్ రాణీ, డి ఆర్ డి ఎ పిడి హరిహరనాథ్ జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, మెప్మా పిడి సాయిబాబు, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, పలువురు ఎంపీడీవోలు మునిసిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## 8న ఎస్ .హెచ్.ఓ.లో" మహిళల ఉచిత వైద్య శిబిరం "

**గుంటూరు టౌన్ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థసంయుక్తంగా ప్రతినెల రెండో ఆదివారం "స్పెషలిస్టుల ఉచితవైద్య శిబిరాల "లో భాగంగా 8వ తేదీ ఆదివారం "మహిళల ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం, శాస్త్రీయ అవగాహన సభ "నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థల అధ్యక్షులు డాక్టర్ టి .సేవకుమార్ ,పావులూరి రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 2/1 బ్రాడీపేట లోని ఎస్ . హెచ్. ఓ భవనంలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో మహిళల వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ డి. పద్మజ పాల్గొంటారన్నారు. ఈ శిబిరానికి ముందు మహిళల ఆరోగ్య సంబంధ వ్యాధులు , చికిత్స విధానాలు,జీవన సరళలో మార్పులు, తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన సభ ఉంటుందన్నారు. మార్చి 31 వరకు మహిళల సంబంధ వ్యాధుల అన్ని రకాల పరీక్షలను అతి తక్కువ ఖర్చుతో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ టి.సేవ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా వారు ఆ ప్రకటనలో కోరారు.

## రుచిలో శుసిలో నాణ్యతతో ఇది నిజంగా పదహారేళ్ళ వయస్సే...

**మాంసాహార ప్రియులను పరుగులు తీయిస్తున్న జెడ్ అండ్ ఎస్ హాలీమ్**






**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎవ్వరైనా ఓ వ్యాపారం చెయ్యాలని మనస్సులో అనుకోగానే జనాకర్షణ ని దృష్టిలో పెట్టుకొని పేరు పెడతారు. వ్యాపారం బాగుంటే ప్రథమ వార్షికోత్సవం, ద్వితీయ వార్షికోత్సవం, లేదా పంచమ వార్షికోత్సవం లు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కానీ గత పదహారేళ్ళగా రంజాన్ మాసంలో హాలీమ్ స్టాల్ నిర్వహిస్తున్న భాషి అనే వ్యక్తి విజయవాడలోని పంజా సెంటర్ సమీపంలో వించిపేట వద్ద. ఏర్పాటు చేసిన బ్యానర్ ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సుమారు 4 దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని ఒక వూపు వూపిన శ్రీదేవి నటించిన పదహారేళ్ళ వయస్సు సినిమా కి ఎంత ఆదరణ లభించిందో నేడు ఆమె ఫోటోలు తో ఏర్పాటు చేసిన బ్యానర్ కూడా జెడ్ అండ్ ఎస్ హాలీమ్ కి అంతే తాకిడితో ఆహార ప్రియులతో కిటకిటలాడుతున్న తీరు ఆహా....ఏమిల ఐడియా అంటూ పసందైన మాంసాహారం అందిస్తున్న భాషి వ్యాపారానికి పదహారేళ్ళ నిండాయి.ఈ సందర్భంగా హాలీమ్ స్టాల్ వద్ద భాషి ఏర్పాటు చేసిన పదహారేళ్ళ వయస్సు బ్యానర్ చూపరులని ఎంతగానో ఆకట్టుకుంటోంది. మాంసాహార ప్రియులు ఆ బ్యానర్ ని రెప్పలార్చకుండా చూస్తూ ఎంజాయి చేస్తున్నారు.ఈ ఐడియా బలే బాగుంది గురూ అంటూ భాషి కి హితులు సన్నిహితులు శుభాకాంక్షలు చెబుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపర్నెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా. లీలా ప్రసాద్.



**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రి నూతన సూపర్నెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ లీల ప్రసాద్. ఇటీవల ప్రభుత్వం నూతన సూపర్నెంట్ గా లీలా ప్రసాద్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆసుపత్రి లో పలువురు డాక్టర్లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా భాద్యతలు స్వీకరించిన సూపరింటెండెంట్ డా.లీలా ప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ముందుగా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కొన్ని సమస్యలు బడ్జెట్ తో ముడి పడిన అంశాలు కూడా ఉంటాయి అని వాటిని ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ లు, డాక్టర్లు, ఆఫీస్ ఏ డి, ఏఓ, సహచర డాక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూరు శాతం పన్నుల వసూళ్లు లక్ష్యం - డిప్యూటీ ఎంపీడీవో మనోజ్



**ఇబ్రహీంపట్నం, మార్చి 06(వార్తా ప్రభ ప్రతినిధి):** నూరు శాతం ఇంటి, నీటి పన్నుల వసూళ్లు లక్ష్యంగా పనిచేస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో వి.మనోజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేశామన్నారు. ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించి పన్నులు చెల్లించాలని కోరారు. గ్రామాల్లో మెరుగైన పారిశుధ్యం, వీధి దీపాలు, డ్రెయినేజీ వ్యవస్థ నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు పన్నులు చెల్లించి దోహదపడాలని కోరారు. నూరు శాతం పన్నుల వసూళ్ల ద్వారా గ్రామాల్లో సమగ్రాభివృద్ధి, మెరుగైన పాలన సాధ్యమవుతుందన్నారు.

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ లను విస్మరించిన ప్రభుత్వం

**డాక్టర్ చింతాడు బ్రహ్మానందరావు**

**ఇబ్రహీంపట్నం, మార్చి 06(వార్తా ప్రభ ప్రతినిధి):**2024 లో ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రావడానికి వెన్నుదన్నుగా నిలిచిన విశ్వబ్రాహ్మణ విశ్వకర్మను ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చింతాడు బ్రహ్మానందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టికి ప్రతి సృష్టి చేయగల ఘనత విశ్వకర్మ మాత్రమే ఉందని, పదేవాలయాలలో నిత్యం ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న సనాతన ధర్మ హిందూ దేవాలయాలు దేవుని ప్రతిమలు సృష్టించిన విశ్వబ్రాహ్మణుల జీవితాలు ప్రస్తుతం అగమ్య గోచరంగా మారాయని అన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎన్నికైన నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు విశ్వకర్మ లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి, చేతి వృత్తిదారులకు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా పనిముట్లు అందజేసినట్లు తెలిపారు. 2019 లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత స్కిల్



డెవలప్మెంట్ ద్వారా వచ్చిన పనిముట్లు తుప్పు పట్టిపోయి పనికిరాకుండా పోయాయి అని వాపోయారు. 2024 ఎన్నికలలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రావడానికి విశ్వబ్రాహ్మణులు తమ వంతు కృషి చేశారని తెలిపారు. బీసీ కులానికి చెందిన విశ్వకర్మలకు విశ్వబ్రాహ్మణులకు నేడు క్యాబినెట్లో ఎలాంటి గుర్తింపు కానీ, ప్రత్యేక నిధులు కానీ లేకపోవడం శోచనీయమన్నారు. విశ్వకర్మలు చెక్కిన శిల్పాలకు పూజలు చేసే బ్రాహ్మణోత్తములకు దేవాలయాలలో ప్రత్యేక గుర్తింపులు కమిటీలలో ప్రత్యేక పదవులు కేటాయిస్తూ ఉన్నారు, విశ్వకర్మలకు దేవాలయాలలో ఎలాంటి గుర్తింపు గానీ ఎలాంటి పదవులు గాని కేటాయించకపోవడం దురదృష్టకరమన్నారు. దేవాలయాలలో గుడి, గోపురాలు, సెటగోపం విగ్రహాలు తయారుచేసిన విశ్వకర్మలను విస్మరించడం తగదని, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులస్తులకు దేవాలయాల్లో సముచిత స్థానాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అధిక శాతం చేతివృత్తి పైనే ఆధారపడి ఉంటారని, ఆభరణాలు తయారీలు కొయ్య వస్తువుల తయారీ కార్పెంటర్ తదితర చేతివృత్తిదారులకు గుర్తింపు తీసుకురావాలని ఆయన అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ లను ఆదుకునేందుకు కార్పొరేషన్ల ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలను చేయూతని అందించాలని, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇచ్చి విశ్వబ్రాహ్మణ కులానికి రాజకీయ అవకాశం కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన సదస్సు.




**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాల్ రావు మార్గదర్శకత్వంలో, నగరాన్ని శుభ్రంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో స్వచ్ఛ సర్వేక్షన్ 'స్వచ్ఛోత్సవ్ 2026' కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు.. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ స్కూలు నందు చెత్త విభజన పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. కేవలం పరిసరాల పరిశుభ్రత మాత్రమే కాకుండా, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వివరించడం జరిగినది. ముఖ్యంగా చేతులు కడుక్కోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు కీలక మెలకువలు నేర్పించారు. కరస్పాండెంట్ ఫాదర్ నక్క దేవిద్రాజు, ప్రిన్సిపల్ సిస్టర్ శిబి అంటోనీ, ఉపాధ్యాయులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు శివ ప్రసాద్, మహేష్ , హెల్త్ అసిస్టెంట్లు, శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ టీమ్ సభ్యులు ఏకాంత్ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని చెత్త నిర్వహణపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. తడి, పొడి, హానికరమైన వ్యర్థాల ఈ-వేస్ట్ (ఎలక్ట్రానిక్) చెత్తను ఇంటి వద్దే వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వారు వివరించారు. ఏ రకమైన వ్యర్థాలను ఏ రంగు డబ్బాలో వేయాలో విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించి అవగాహన కల్పించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు.

## ఎస్సీ స్మశాన వాటికను సర్వే చేయించాలి

**తాసిల్దార్ కి ఎస్సీ నేతల వినతి పత్రం**



**ఇబ్రహీంపట్నం, మార్చి 06 (వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఇసుక రేవు రోడ్డులో గల ఎస్సీ స్మశాన వాటిక ను సర్వే చేయాలని ఇబ్రహీంపట్నం తాసిల్దార్ వై వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు ఎస్సీ నేతలు. సర్వే నిర్వహించి మొత్తం ఎంత భూమి ఉందో లిఖితపూర్వకంగా తెలియపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నేతలు పులి దాసు,కూచిపూడి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొన్న జెడ్పిటిసి యాదవ రెడ్డి



**కోడూరు, మార్చి 6 వార్తా ప్రభ** కోడూరు గ్రామపంచాయతీ పరిధి లోని స్వతంత్రపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ రెండవ వార్షిక మహోత్సవంలో కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ స్థానిక వైసిపి నాయకుల తో కలిసి పాల్గొన్నారు. ముందు గా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు జడ్పిటిసిని ఘనంగా సత్కరించారు. ఎంపిటీసీలు బడి హేమగంగాధరరావు, తిమ్మన వెంకట నాంచారయ్య, మెండు అర్జున రావు , కంచర్లపల్లి రవి, బండే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవాలు

**భక్తుల సౌకర్యార్థం కట్టుదిట్టమైన ఏర్పాట్లు; దేవస్థానం సేవలకు భక్తుల హర్షం.**






**విజయవాడ పశ్చిమ మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న కుంభాభిషేక మహోత్సవాల నేపథ్యంలో, రాష్ట్రం నలుమూలల నుండి వస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం యంత్రాంగం చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలను ఇస్తున్నాయి. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు కనీస ఇబ్బంది కలగకుండా తీసుకున్న చర్యలపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

**తాగునీరు, పారిశుద్ధ్యం:**నగరపాలక సంస్థ సహకారంతో భక్తుల దాహార్తిని తీర్చేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. లో-బ్రిడ్జి నుండి ప్రారంభించి ప్రధాన దేవస్థానం వరకు ప్రతి 100 మీటర్లకు ఒక తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనివల్ల భక్తులు ఎక్కడా ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన మంచినీటిని పొందుతున్నారు.

**11 ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు:**ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ఈ క్రింది 11 కీలక ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను, వైద్య నిపుణులతో అందుబాటులో ఉంచారు. సీతమ్మ వారి పాదాలు, దుర్గా ఘాట్, ఘాట్ రోడ్. ప్రధాన ఆలయ పరిసరాలు, మహా మండపం, శివాలయం. మరియు ఇతర రద్దీ ప్రాంతాలు. ?వేసవి వేడి నుండి ఉపశమనం -- పంపిణీ కార్యక్రమాలు:ఉదయం 10 గంటల నుండి ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా మజ్జిగ మరియు బిస్కట్ ప్యాకెట్ల పంపిణీ జరుగుతోంది. ప్రత్యేకించి చంటి బిడ్డలకు మరియు వృద్ధులకు పాలు పంపిణీ చేస్తూ సాయంత్రం వరకు కొన సాగించారు. అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులందరికీ రుచికరమైన అన్న ప్రసాదం వితరణ నిరంతరం కొనసాగుతోంది. క్యూ లైన్లలో నీడ సౌకర్యం (షామియానాలు):భక్తులకు ఎండ తగలకుండా ఉండేందుకు కనకదుర్గ నగర్ ఎంట్రన్స్ నుండి మహా మండపం వరకు, అలాగే ఘాట్ రోడ్ ఎంట్రన్స్ నుండి ప్రోటోకాల్ ఆఫీస్ వరకు క్యూ లైన్ల పొడవునా పటిష్టమైన షామియానాలు/టెంట్లు ఏర్పాటు చేశారు. దీనివల్ల భక్తులు ఎండ వేడి నుండి ఉపశమనం పొందుతున్నారు. **సామాన్య భక్తులకు పెద్దపీట -- ఉచిత దర్శనం:**భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల దర్శన టిక్కెట్లను రద్దు చేసి, భక్తులందరికీ శ్రీ అమ్మవారి ఉచిత దర్శనాన్ని కల్పిస్తున్నారు. క్యూ లైన్లు త్వరగా కదిలేందుకు వీలుగా అంతరాలయ దర్శనాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగింది.

**క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ:**ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వాహణాధికారి వి.కె. శీనానాయక్ స్వయంగా కనకదుర్గ నగర్ వైపు ఉన్న క్యూ లైన్లలో పర్యటించారు. భక్తులతో నేరుగా మాట్లాడి అందుతున్న సౌకర్యాలపై వారి సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. ఎన్ ఎస్ ఎస్‌వాలంటీర్స్ కు ఈవో శీనా నాయక్ దిశా నిర్దేశం చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్: మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి, సీసీటీవీల ద్వారా భక్తుల కదలికలను పరిశీలించారు. పోలీస్ శాఖతో సమన్వయం: అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ దుర్గారావు తో చర్చించి, భద్రత మరియు క్యూ లైన్ల క్రమబద్ధీకరణపై ఆదేశాలు జారీ చేశారు. అమ్మవారి సన్నిధిలో వివాహాలు చేసుకున్న నూతన దంపతులతో చైర్మన్ మరియు ఈవో మాట్లాడి, వారికి ప్రత్యేకంగా దర్శన ఏర్పాట్లు చేయించి ఆశీస్సులు అందజేశారు.

# విద్యార్థినిలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.**



**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులు తప్పుదారి పట్టకుండా మంచి చెడుల వ్యవహార శైలిపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలసి వారి చాంబర్లో బాలబాలికలు, యువత భద్రతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాను రాను యువత వ్యవహార శైలి చాలా మార్పు చెంది తప్పుదారి పడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బాల్య దశలోనే ముఖ్యంగా బాలికలకు మంచిగా తాకడం, చెడుగా తాకడం( గుడ్ టచ్, బ్యాడ్ టచ్) వంటి విషయాల పైన సరైన అవగాహన కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు నూటికి నూరు శాతం అర్థమయ్యే విధంగా వాటి గురించి వివరించాలన్నారు. అంతేకాకుండా తొందరపాటు చర్యతో ముందస్తు గర్భధారణ వలన కలిగే ఇబ్బందులు విశదంగా తెలియజేయాలన్నారు. అంతే కాకుండా బాల్య వివాహాలు కూడా చేసుకోరాదని దాని వలన కలిగే నష్టాలను, ఆరోగ్య సమస్యలను వివరించాలన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ తల్లిదండ్రులకు తమ పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో వారు తప్పుదారి పడుతున్నారన్నారు. ముఖ్యంగా బాలికలు విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా నియంత్రించేందుకు జిల్లా విద్యాధికారి వారానికి 3 రోజుల చొప్పున 10 రోజుల షెడ్యూల్ తయారు చేయాలని ఆ షెడ్యూల్ ప్రకారము ఏ రోజు ఏ పాఠశాలలో సంబంధించిన విద్యా, వైద్య , పోలీసు తదితర సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులలో కూడా మార్పు రావాలని తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు వారు తోడ్పడే విధంగా జిల్లా యంత్రాంగంతో సహకరించాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం లో విద్యార్థుల బాగోగుల గురించి సరైన అవగాహన కలిగించాలన్నారు. వసతి గృహాలకు సెలవులు ఇచ్చినప్పుడు విద్యార్థులు వారి స్వగ్రామం వెళ్లే ముందు తల్లిదండ్రుల సమక్షంలో ముందస్తు గర్భధారణ, ఫోక్సో చట్టం బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి క్షుణ్ణంగా వివరించాలన్నారు. అధికారులందరూ చొరవ తీసుకొని సమన్వయంతో కొంతకాలం అవగాహన తరగతులు నిర్వహిస్తే ఫోక్సో బాల్యవివాహాలు వంటి నేరాలు తగ్గుతాయన్నారు. పాఠశాల విద్యార్థినులకు బాలికలు మంచిగా తాగడం, చెడుగా తాకడం అనే విషయాల పైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.. దానిని గుర్తించి ఎలాంటి భయం లేకుండా తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని ధైర్యంగా చెప్పే విధంగా వారిని చైతన్య పరచాలన్నారు. చదువు అందరికీ ముఖ్యమని, బాలికలు మధ్యలో చదువును ఆపకుండా దాని యొక్క విలువను కూడా తెలియజేయాలన్నారు ముందస్తు గర్భధారణ వలన కలిగే ప్రతికూల పరిస్థితులను తెలియజేయాలన్నారు ముఖ్యంగా ఆర్థిక , సామాజిక ఇబ్బందులు వివరించాలన్నారు బాలికలు గాని, యువతులుగాని ఎవరికైనా అవసరం అయితే 112 అనే హెల్ప్ లైన్ నెంబర్ కు గాని, 1098 చైల్డ్ కేర్ నెంబర్కు గాని ఫోన్ చేసి వారి ఇబ్బందులను తెలియజేయాలన్నారు అటువంటి వారికి రక్షణ కల్పించి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సరళ కుమారి, డీఈవో సుబ్బారావు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ సాధికారత అధికారి రమేష్ , కార్మిక శాఖ సహాయ కమిషనర్ విష్ణు, ఐసిడిఎస్ పీవో విజయలక్ష్మి, డి సి ఆర్ బి సి ఐ పెద్దిరాజు, ఇంటర్ విద్యాశాఖ ఏజీఎంసి నాగ రవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఐ టిడిపి నేత "రాజేష్" కు "విక్కుర్తి" పరామర్శ

**కోడూరు, మార్చి 6 (వార్తా ప్రభ) :**ఐ టిడిపి కన్వీనర్, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత మాజీ అధ్యక్షులు వేములపల్లి రాజేష్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు. కోడూరు మండలంలోని స్వతంత్రపురం గ్రామానికి చెందిన వేములపల్లి రాజేష్ మాతృమూర్తి మాధురి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ స్వతంత్రపురంలోని గృహంలో రాజేష్ ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో విక్కుర్తి రాంబాబు,బడే వీర బాబు, మాచెర్ల భీమయ్య, పెద్ది భాస్కర్ రావు, నాగం బాపయ్య, గోగినేని సోమశేఖర, కనకమేడల హరిబాబు, రేపల్లె ప్రతాప్, పులిగడ్డ చంద్ర, భూపతి నాంచారయ్య, పున్నయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ప్రతిభా పరీక్షలో చేజర్ల విద్యార్థులు విజయకేతనం



**చేజర్ల మార్చి 06 (వార్తాప్రభ)** జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చేజర్ల నుంచి ఎన్ఎమ్ఎమ్ఎస్ జాతీయ ప్రతిభా పరీక్షలో చేజర్ల మండల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు విజయం సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలనకు ఎన్నిక కాబడిన మా పాఠశాల విద్యార్థులు ఏ. పెంచల బాబు సిహెచ్. హేమలత ఎన్. సాహిత్య వై. స్వరూప లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర బోధన బోధనేతర సిబ్బంది తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఈ చిన్నారులను విజయ పథంలో నడిపించుటకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రావణ్ కి మరియు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఎన్ జనార్దన్ సమీర్ కి అలాగే సహకరించిన పాఠశాల ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషంతో పేర్కొనడం జరిగింది.

## పచిగోళ్ళ ఆనంద కీర్తి కు శ్రీ శక్తి అవార్డు



**ఇబ్రహీంపట్నం, మార్చి 06(వార్తా ప్రభ ప్రతినిధి):**పచిగోళ్ళ ఆనంద కీర్తి కు ప్రతిష్టాత్మక శ్రీ శక్తి అవార్డు లభించింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు ప్రధానం చేశారు. శుక్రవారం నాడు జగ్గయ్యపేటలో శ్రీ శక్తి అవార్డు ప్రదానంజగ్గయ్యపేటలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు పచిగోళ్ళ ఆనంద కీర్తి. సమాజ సేవ, మహిళా సాధికారత మరియు ప్రజా హక్కుల పరిరక్షణలో కీర్తి చేసిన విశేష సేవలను గుర్తించి నేషనల్ హ్యూమన్ రైట్స్ అవార్డును కీర్తికి అందజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలన నుండి పలువురు ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని కీర్తి చేసిన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ సమాజంలో ప్రజాహక్కుల పరిరక్షణ కోసం మరింత కృషి చేస్తానని, నా సేవలను గుర్తించి అవార్డు లభించడం మరింత బాధ్యత పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కు సత్కారం



**ఇబ్రహీంపట్నం,మార్చి06(వార్తా ప్రభ ప్రతినిధి):** నూతన బాధ్యతలు స్వీకరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ ను కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పురపాలక లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు సహకరించాలని కోరారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, డీఈ కృష్ణబాబు, ఏఈ మౌస్మీ గనియా తో కలిసి చైర్మన్ చిట్టిబాబు 16వ వార్డులో కొనసాగుతున్న రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలిస్తూ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫెర్రీ ప్రాంతంలో జరుగుతున్న రహదారి పనులను కూడా పరిశీలించి, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించేలా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రహదార్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి



**గన్నవరం, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు గ్రామంలో రహదారుల నిర్మాణం చేపట్టి సత్వరమే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఇన్చార్జి సర్పంచ్ అద్దేపల్లి సాంబశివ నాగరాజు (సాంబు), టిడిపి నాయకులు కొల్లా ఆనంద్ కుమార్ లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే వెంకట్రావు కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం విజయవాడలో యార్లగడ్డను కలిసిన నాయకులు పలు సమస్యలను యార్లగడ్డ దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే చొరవతో గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 44 లక్షల నిధులు మంజూరు అయ్యాయని కొన్ని కారణాలవల్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదన్నారు. సిసి రోడ్ల పనులు సత్వరమే పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో పంచాయతీ పరిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తను సిండికేట్ బ్యాంక్ సమీపంలో పడవేశారని ప్రస్తుతం అక్కడ తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండటంతో పరిసరాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని అక్కడ చెత్తను వేరే ప్రాంతాన్ని తరలించేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి చెత్త సమస్యను పరిష్కరించాలని కోరారు. రహదారుల నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరుచేయించానని, సబ్ స్టేషన్ నిర్మాణానికి అనువైన భూమిని చూడాలని నాయకులకు యార్లగడ్డ సూచించారు. తమ సమస్యల పట్ల సత్వరమే స్పందించిన యార్లగడ్డకు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు వరుసగా నాభిగాని కొండ, మున్నంగి సత్యనారాయణ, నాయకులు కొంగన రవి, చిమ్మిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూ యజమాని అనుమతి లేకుండా కౌలు గుర్తింపు కార్డ్ లు ఇవ్వాలి

### -రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు



**గన్నవరం, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌలు రైతులకు భూ యజమాని అనుమతి తో సంబంధం లేకుండా (లోన్ ఎల్జ్ బుల్టీ కార్ట్ లు) ఎల్ ఇ సి కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టివి లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు లు డిమాండ్ చేశారు.గన్నవరం మండల కేంద్రంలో కామ్రేడ్ చింతపల్లి పాపారావు భవనంలో గన్నవరం మండల కౌలు రైతు సంఘం 4 వ మహాసభ శుక్రవారం రామినేని రవి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా లక్ష్మణస్వామి, రంగారావు లు మాట్లాడు తూ జిల్లాలో సొంత భూమి లేకుండా కౌలు వ్యవసాయం చేసే రైతులు అత్యధిక మంది ఉన్నారని, వాస్తవంగా వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టేది శ్రమ చేసేది వారేనని కానీ పెట్టుబడి సహాయం మాత్రం వారికి అందడం లేదని అన్నారు, పట్టా భూమి ఆధారంగా పెట్టుబడి సహాయం ఇస్తున్నారే తప్ప వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను మాత్రం ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించడంలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సొంత భూమిలేని కౌలు రైతులందరినీ గుర్తించి 20వేల రూపాయలు సహాయం అందిస్తామని, భూ యజమాని తో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డు లు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ అమలు చేయాలంటే కౌలు రైతుల చట్టంలో మార్పు చేసి భూ యజమాని తో సంబంధం లేకుండా కార్డు ఇవ్వాలి, అదే విదంగా గ్రామ సచివాలయం పరిధిలో గ్రామ రెవెన్యూ అధికారి మరియు రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ సహాయ అధికారి కౌలు రైతుల అధ్యయనం పరిశీలించి, గ్రామసభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కౌలు చట్టం ముసాయిదానం ప్రకటించాలి అని కోరామని అయినా నేటి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అయినా చర్చించి అమలు చేస్తారని ఆశించామని ఎక్కడ కౌలు రైతుల ప్రస్తావన కాని వారి సమస్య లపై చర్చ గానీ జరగలేదని, ఇప్పటికైనా కౌలు రైతుల సమస్యల పై అసెంబ్లీలో చర్చించి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత మహాసభ ప్రారంభ సూచకంగా ఉయ్యూరు అంజయ్య సంఘ పతాకం ఎగరవేశారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు గా రామినేని రవిబాబు, కైలే ఏసుదాసు లను, మరో 7 గురు కమిటీ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కౌలు రైతులకు భూ యజమాని తో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహాసభ మహాసభ డిమాండ్ చేసింది

## కొక్కిలిగడ్డ నాంచారయ్యకు వైసిపి నేతల పరామర్శ



**కోడూరు, మార్చి 6( వార్తా ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామపంచాయతీ శ్రీరాంపురం గ్రామంలో కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాంచారయ్య మాతృమూర్తి కొక్కిలిగడ్డ శివయ్య సతీమణి వెంకటేశ్వరమ్మ రెండు రోజుల కిందట మృతి చెందారు. శుక్రవారం నాడు నాంచారయ్యను కోడూరు మండల జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ తో పాటు వైసీపీ నేతలు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపిటిసిలు బడే హేమ గంగాధర్ రావు, తిమ్మన వెంకట నాంచారయ్య, వార్డ్ మెంబర్ మెండుఅర్జున్ రావు , బండే నాగరాజు, విశ్వనాధుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్లు మర్యాదపూర్వక కలిసిన ప్రొబేషనరీ డిప్యూటీ తాసిల్దార్లు.



**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఇటీవల కృష్ణా జిల్లా గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించి ప్రొబేషనరీ డిప్యూటీ తాసిల్దార్ గా పి పద్మావతి, ఎం ఉమాదేవి, కే తన్మయి ఎంపికయ్యారు. వీరు శుక్రవారం జిల్లా కలెక్టర్లు మర్యాదపూర్వక కలిశారు. వీరిలో ఒకరు కృష్ణాజిల్లా చెందిన యువతకాక మరో ఇద్దరు ఉభయగోదావరి జిల్లాలకు చెందినవారు. ప్రొబేషనరీ డిప్యూటీ తాసిల్దారుగా ఎంపికైన మహిళలు కృష్ణాజిల్లాలో మూడు నెలలపాటు ట్రైనింగ్ పొందనున్నారు.

## లుంబిని లో రెడ్ క్రాస్ అద్వర్యంలో బ్లడ్ క్యాంపు



**చేజర్ల మార్చి 06 (వార్తాప్రభ)**రెడ్ క్రాస్ మరియు జయభారతి ఆసుపత్రి వారి సహకారంతో చేజర్ల రెడ్ క్రాస్ తరపున క్యాంపులు నిర్వహిస్తున్న కామంచి వెంగబాబు వారి మిత్రులు అద్వర్యంలో శుక్రవారం చేజర్ల మండల పరిధిలోని బోడిపాడులో ఉన్న ప్రైవేటు ఇంగ్లీష్ మీడియం పాఠశాల అయిన లుంబిని విద్యాలయం నందు విద్యార్థులకు బ్లడ్ గ్రూపులు నిర్ధారణ మరియు కంటి పరీక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు వారి యొక్క బ్లడ్ గ్రూపులు నిర్ధారణ చేసుకోవడం జరిగింది.అలాగే విద్యార్థులలో ఉన్న హిమోగ్లోబ్ శాతం కంటి పరీక్షలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ జనార్దన్ రాజు లుంబిని విద్యాలయం యాజమాన్యం రామయ్యను ఘనంగా సన్మానించడం జరిగింది.ఇదే కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సమాచారం తెలుసుకున్న గ్రామాలలోని యువత 30 యూనిట్లు రక్తం ఇవ్వడం జరిగింది.

# మైలవరం దేవునిచెరువు లో కార్డాన్ అండ్ సెర్చ్

### 56 ద్విచక్ర వాహనాలు మరియు గంజాయి అనుమానితులకు చెందిన 5 ఇళ్లలో సోదాలు




**మైలవరం, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి):**డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలోని దేవునిచెరువులో ఏసీపీ వై.ప్రసాదరావు సారథ్యంలో శుక్రవారం ఉదయం కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.మాదకద్రవ్యాల నియంత్రణ మరియు అనుమానితుల కదలికలపై నిఘా పెంచే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలోకి ప్రవేశించే మరియు బయటకు వెళ్లే మార్గాలను నియంత్రించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, గృహాలను పోలీస్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో సుమారు 56 ద్విచక్ర వాహనాలు, గంజాయి అనుమానితులకు చెందిన 5 ఇళ్లలో సోదాలు నిర్వహించి వారి వివరాలు సేకరించారు.అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టి, క్రిమినల్ రికార్డులను పరిశీలించారు.

**మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది- ఏసీపీ వై. ప్రసాదరావు** మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు అన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగం లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి పెట్టి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని సూచించారు.కార్డాన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ఉద్దేశ్యం ఏమిటో ప్రజలకు వివరించారు.నేరస్థుల గుర్తింపు అండ్ పర్యవేక్షణ,మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణ,అనుమానాస్పద కార్యకలాపాల నివారణ,ప్రజల్లో భద్రతాభావం పెంపు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్,మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం ఎస్ ఐ లు సుధాకర్, సతీష్, శ్రీను, మహిళా ఎస్ఐ గిరిజామణి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మోక్ చేస్తున్న యువ్వనం!!

● టీనేజ్ కుర్రాళ్ళ చేతిలో సిగరెట్లు ● కెఫేల ముసుగులో విచ్చలవిడి స్మోకింగ్ ● ఫ్యాషన్‌గా మారిన వ్యసనం ● కాసుల కోసం కక్కుర్తి... నిబంధనలు గాలికి ● కుర్రాళ్ల ఊపిరితిత్తులతో కెఫేల చెలగాటం ● స్కూలు, కాలేజీ బ్యాగులు పక్కన పెట్టి స్మోకింగ్ ● ప్రకటనల ఆఫీసర్ల చర్యలు చేతల్లో ఎక్కడ?

**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అప్పుడప్పుడే మీసాలు వస్తున్న టీనేజ్ కుర్రాళ్ళ చేతిలో సిగరెట్లు కనిపిస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గతంలో పెద్దలకు భయపడి చాటుమాటుగా సాగిన ఈ అలవాటు, ఇప్పుడు 20 ఏళ్లలోపు యువతలో ఒక ఫ్యాషన్‌గా మారి బహిరంగంగానే రెచ్చిపోయే స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా పట్టణంలోని పలు కెఫేలు ఇందుకు ప్రధాన కేంద్రాలుగా మారుతుండటం గమనార్హం. కేవలం కాఫీ, టీ, టిఫిన్లకు పరిమితం కావాల్సిన ఈ కేంద్రాల్లో యువత గంటల తరబడి కూర్చుని పొగ వదులుతుంటే, నిర్వాహకులు మాత్రం లాభార్జనే ధ్యేయంగా వారికి వత్తాసు పలుకుతున్నారు. కస్టమర్లను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా షెల్టర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, ఫ్యాన్, కుర్చీ సౌకర్యాల కోసం అదనపు ఛార్జీలు వసూలు చేస్తూ యువతను వ్యసనాల ఊబిలోకి నెట్టేస్తున్నారు. కుర్రాళ్ల ఊపిరితిత్తులతో కెఫేల నిర్వాహకులు చెలగాటం ఆడుతున్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన కెఫే నిర్వాహకులు కేవలం క్యాష్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకుని, నిబంధనలకు విరుద్ధంగా స్మోకింగ్ జోన్లను ప్రోత్సహిస్తూ భావి భారత పౌరుల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. స్నేహితులతో కలిసి సిగరెట్ తాగడం ఒక స్టేటస్ సింబల్‌గా భావిస్తున్న కుర్రాళ్లు, తమ కెరీర్‌ను, ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన వయసులో ఇలా పెడదారి పట్టడంపై తల్లిదండ్రులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున ఇంత బహిరంగంగా విచ్చలవిడితనం సాగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు





వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తక్షణమే పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న కెఫేలపై కఠిన చర్యలు తీసుకోవాలని, యువత భవిష్యత్తును కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# నూజివీడులో మిస్టరీ

### అన్నవరం రోడ్డులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**నూజివీడు, మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో కలకలం రేగింది. పట్టణంలోని అన్నవరం రోడ్డులో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమవ్వడం స్థానికంగా భయాందోళనలకు గురిచేసింది.ఘటన వివరాలు:గురువారం సాయంత్రం అన్నవరం రహదారి గుండా వెళుతున్న స్థానికులు, రోడ్డు పక్కన ఒక వ్యక్తి విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించారు. వెంటనే వారు పట్టణ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెనువెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.



**పోలీసుల దర్యాప్తు:**క్లూస్ టీమ్, పోలీసు జాగిలాలతో సంఘటనా స్థలాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. మృతదేహం పడి ఉన్నష ప్రాంతంలో భారీగా మద్యం బాటిళ్లు, చెత్తాచెదారం విస్తరించి ఉండటంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది హత్య లేదా అతిగా మద్యం సేవించి మృతి చెందారా? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

**మృతదేహం ఎవరిది...?** ఏ ప్రాంతానికి చెందిన వ్యక్తి అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# టార్గెట్ "జీరో హార్మ్"!!

● భద్రతే ప్రాధాన్యం - రక్షణే నినాదం ● ఎన్టీపీసీలో భారీ భద్రతా ర్యాలీ ● 500 మంది ఉద్యోగులతో హోరెత్తిన స్లోగన్స్ ● కార్మికుడు భద్రతా వారధిగా మారాలి ● ఎన్టీపీసీ జీఎం ముకుల్ రాయ్



**పెద్దపల్లి /ఎన్టీపీసీ: మార్చి 6 (వార్తాప్రభ ప్రతినిధి)**ఎన్టీపీసీ తెలంగాణ 55వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు భారీ భద్రతా ర్యాలీని శుక్రవారం ఘనంగా నిర్వహించింది. సురక్ష కేంద్రం నుండి సర్వీస్ బిల్డింగ్ వరకు సాగిన ఈ ర్యాలీలో 500 మందికి పైగా ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని భద్రతా నినాదాలు చేస్తూ అవగాహన బ్యానర్లతో తమ నిబద్ధతను చాటారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ కార్మికుడు సారయ్య ప్రవర్తనా భద్రతపై పాడిన తెలుగు పాట అందరినీ విశేషంగా ఆకట్టుకోగా, అధికారుల నుండి ప్రశంసలు పొందింది. భద్రతపై సామూహిక ప్రతిజ్ఞను తెలుగులో ఏజీఎం (సీ అండ్ ఐ) ఇ. సాయి కిషోర్, హిందీలో జీఎం (ప్రాజెక్ట్)




బినోయ్ జోస్, ఇంగ్లీష్‌లో జీఎం (మెయింటెనెన్స్) అభిజీత్ దత్తా అందరితో చేయించారు. ఈ సందర్భంగా జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ మాట్లాడుతూ.....భద్రత అనేది ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యతని, ప్లాంట్ కార్యకలాపాలన్నింటిలో దీనికి అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, పని అనుమతి విధానాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ చొరవతో అసురక్షిత పరిస్థితులను నివేదించాలని ఆయన కోరారు. ఎన్టీపీసీ లక్ష్యమైన "జీరో హార్మ్" (శూన్య ప్రమాదాలు) సాధించేందుకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేసి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న డిసి చాముండేశ్వరి






**కూకట్ పల్లి, మార్చ్6(వార్తాప్రభ)**వెంకటేశ్వర నగర్ డివిజన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ ప్రగతి నగర్ లో డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు ఎంటమాలజీ టీం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే అనగా ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించి మరియు టెర్రస్ పైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.తదుపరి ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ మాట్లాడుతూ నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమలను లార్వాదశలోనే నివారించి దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను అరికట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విష్ణు,ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్,కోశాధికారి ఎస్.శంకర్రావు,ఉపాధ్యక్షురాలు వాణి,శ్రీరాములు,వెంకటేష్,అనిత, బాలరాజు, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వనాధపల్లి మునసబ్ మృతి



**కోడూరు, మార్చి 6 (వార్తా ప్రభ)** :కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామంలో మునసబ్ గా పని చేసిన, విష్ణుభట్ల సూర్యనారాయణ(83)మృతి చెందారు. అనారోగ్యంతో శుక్రవారం విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సూర్యనారాయణ డిసి చైర్మన్ గా, నాంచారమ్మ దేవస్థాన చైర్మన్ గా, పిఎసిఎస్ అధ్యక్షులుగా పనిచేసారు.

## విజయాలకు కేరాఫ్ అడ్రస్ "నూజివీడు జెడ్పీ గర్ల్స్ హైస్కూల్"

### జిల్లా స్థాయి పోటీల్లో పతకాల పంట పండిస్తున్న విద్యార్థినులు



**నూజివీడు : మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా నలుగురు విద్యార్థులు ఆ పాఠశాల నుండి వస్తున్నారంటే చాలు, జిల్లాలోని మిగతా పాఠశాలల విద్యార్థుల్లో ఒక రకమైన 'టెన్షన్' మొదలవుతోంది. తమ ప్రతిభతో ప్రత్యర్థులకు సవాల్ విసురుతూ, విజయమే లక్ష్యంగా దూసుకుపోతున్న ఆ పాఠశాలే "నూజివీడు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల".ఇటీవల ఏలూరు జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థినులు అప్రతిహత విజయాలను నమోదు చేస్తున్నారు. తాజాగా కొవ్వలి (దెందులూరు మండలం) లో జరిగిన జిల్లా స్థాయి విజ్ఞాన వారోత్సవాల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థిని అర్చన వకృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించి మెరిసింది. కేవలం అర్చన మాత్రమే కాదు, జిల్లా స్థాయిలో ఎక్కడ ఏ పోటీలు జరిగినా ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించడం ఈ పాఠశాల విద్యార్థులకు ఒక అలవాటుగా (పరిపాటిగా) మారింది. ప్రధానోపాధ్యాయురాలు బి. అనురాధ మరియు ఉపాధ్యాయ బృందం అందిస్తున్న ప్రత్యేక శిక్షణే ఈ విజయాలకు మూలమని తెలుస్తోంది. చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థినులను తీర్చిదిద్దుతుండటంతో, జిల్లా స్థాయి వేదికలపై "నూజివీడు గర్ల్స్ హైస్కూల్" పేరు మారు మోగిపోతోంది.ప్రతిభావంతులైన ఈ విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

## బోట్లవాని పాలెం లో తల్లి భద్రతపై అవగాహన సదస్సు



**మచిలీపట్నం మార్చి 6 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అందరూ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని తాళ్ల పాలెం సెక్టార్ బోట్లవాని పాలెం అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాడు తల్లి భద్రత పై అవగాహనా సదస్సు జరిగింది. ప్రధానమంత్రి మాతృ వందన యోజన అనే పథకం గురించి కూడా ఐసిడిఎస్ సూపర్వైజర్ కృష్ణవేణి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉమా సుశీల సీతారత్నం నిర్మలా రాణి పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి తో మంత్రి సుభాష్ భేటీ

## నిధులు మంజూరుకు సుముఖత వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం




**అమరావతి,మార్చి 6 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మర్యాదపూర్వకంగా కలిసి రామచంద్రపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. అమరావతిలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్ ప్రణాళికలు వంటి విషయాలు ప్రాధాన్యతగా ప్రస్తావించి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలను వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, పాత రోడ్ల మరమ్మత్తులు, కొత్త సిమెంట్ రోడ్ల ఏర్పాటు వంటి పనులకు నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంను కోరారు. అలాగే ప్రజలకు అవసరమైన స్మశానవాటికల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఏర్పాటు, శుభ్రత, సౌకర్యాల మెరుగుదల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపుపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. అలాగే నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సదుపాయాలు, ప్రజా మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగింది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దిశగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భరోసా ఇచ్చారని మంత్రి వాసంశెట్టి సుభాష్ పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు






**గుంటూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగిన గుంటూరు జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ లో పోటీలలో అర్హత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన వారి జాబితాను విడుదల చేయడం జరిగింది. ఎం మేఘన, ఏ. స్వరాజ్యలక్ష్మి, ఎం సాహిత్య, దర్శిని రాజ్, షేక్ సమీర్, మహమ్మద్ అమీనా, పి.వేదశ్రీ, కే.కిరణ్ కుమార్ రెడ్డి, కే నరేన్ కౌశిక్ మరియు ఎన్ నరేష్ మొత్తం పదిమంది జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరు రాష్ట్రస్థాయిలో జరిగే యూత్ పార్లమెంట్లో వివిధ జిల్లాల వారితో పోటీలో పాల్గొని అక్కడ ఎంపికైతే మన రాష్ట్రం నుండి ముగ్గురు జాతీయస్థాయి యూత్ పార్లమెంటుకు హాజరవుతారు. జిల్లాస్థాయిలో అర్హత సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన వారందరినీ మైభారత్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి కిరణ్మయి దేవి రెడ్డి,ఎన్ ఎస్ ఎస్ రాష్ట్ర అధికారి డాక్టర్ ఎం. సుధాకర్, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి ఆర్ జ్యోత్స్న కుమారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం సంతోష్ కుమారి, గుంటూరు జిల్లా ఎన్ ఎస్ ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్ అభినందనలు తెలియచేశారు.

# ఏ.ఐ.వై.ఎం.ఉమ్మడి ప. గో.జిల్లా మహిళా అధ్యక్షురాలుగా కోర్నాని దుర్గా

- యాదవుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దాం
- అఖిలభారత యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణ



**దెందులూరు,మార్చి 6 (వార్తాప్రభ) :** యాదవుల అభివృద్ధి సంక్షేమానికి యాదవులు విద్యా వైద్యం సేవా రాజకీయ ఆర్థిక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే అఖిల భారత యాదవ మహాసభ కమిటీ పని చేస్తుందని అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ రావు అన్నారు. శుక్రవారం విజయ వాడ సమీపంలోని కానూరులో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయం నందు అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ చేతుల మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తణుకు గ్రామానికి చెందిన, యాదవ సంఘం సీనియర్ మహిళా నాయకురాలు కోర్నాని దుర్గ కి నియామక పత్రాన్ని నారాయణరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సూర్య యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల రామకృష్ణ యాదవ్ పాల్గొనడం జరిగింది

# బాల్య వివాహాలపై కళాజాతి వారితో అవగాహన



**పెనమలూరు / కంకిపాడు,మార్చి 6 (వార్తాప్రభ) :** తాడిగడప మున్సిపాలిటీ, యనమలకుదురులో, కంకిపాడు ఐసిడిఎస్ పరిధిలోని యనమలకుదురు సెక్టార్ లో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు, లింగ వివక్షత పై కళాజాత వారి కళాకారులు తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ అన్నామని మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధం, బాల్య వివాహాలు చేసుకోవడం వలన, రక్తహీనత శిశు మరణాలు సంభవిస్తాయన్నారు. లింగ వివక్షత చూపటం నేరమని చూపుని వారిపై, లైంగిక దాడులకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా ప్రతి బాలిక, బాలుడు చదువుకోవాలని ఉద్దేశంతో బేటి బచావో, బేటి పడావో అనే కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొక్కపాటి శ్రీను, ఏడుకొండలు, బిక్షాలు, గ్రామ వార్డు,సచివాలయ మహిళా పోలీసులు,అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనసేనలో సభ్యత్వ నమోదుకు కృషి




**పెనమలూరు/కంకిపాడు,మార్చి 6 (వార్తాప్రభ) :** జనసేనపార్టీ సభ్యత్వం ప్రజల్లో బలంగా చేకూర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తాం అని ధీమా వ్యక్తం చేస్తున్న పెనమలూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సమ్మెట సుధాకర్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పార్టీ సభ్యత్వాన్ని ప్రజల్లోకి మరింత అవగాహన పెంచేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జనసేన పార్టీ నాయకులు పెనమలూరు ప్రెస్ క్లబ్ నందు మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా జనసేన ప్రతినిధులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆదేశాల మేరకు ప్రదాత ,ఉద్యమి ,సారథి నామకరణంతో చేపట్టిన కార్యక్రమం వివరాలను పార్టీ నాయకులు వెల్లడించారు. 400 రూపాయలు పార్టీ సభ్యత్వం తీసుకోవడం ద్వారా సామాన్యులకు అత్యవసర సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందని, కేవలం 400 రూపాయలతో చేసుకున్న సభ్యత్వం తర్వాత ఐదు లక్షల బీమా వరకు వర్తిస్తుందని వివరించారు. ఎనిమిదో తేదీన ఆదివారం నాడు కంకిపాడు మండలంలో కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండి రామ కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నాము, ఎంపీ బాలసౌరి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మెట సుధాకర్, వడ్డీ జీవ, మాదాసు రాము, ఆవుల రత్తయ్య, తిరుమల శెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నుల వసూళ్లతో గ్రామాలకు సకల వసతులు...



**గుడ్లవల్లేరు,మార్చి 6 (వార్తాప్రభ) :** గ్రామ పంచాయితీలు ఆయా గ్రామాలకు సకల వసతులను ఏర్పాటు చేయాలంటే ఇంటిపన్ను వసూళ్లకు ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అన్నారు. మండలంలోని కూరాడలో పన్నుల వసూళ్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు తమ సిబ్బందితో ఇంటి పన్ను వసూళ్ల పనులలో నియమగ్నమయ్యారని పేర్కొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పాల రాము..



**కృత్తివెన్ను,మార్చి 6 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం పోడు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోదండరామ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ ఉప్పాల రాము పాల్గొని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....



కానూరు, అన్నే అరుణ్ కన్వెన్షన్ హాల్ నందు పిన్నిబోయిన వారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి కొలుసు పార్థసారథి మరియు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు
-విజయవాడ,మార్చి 6 (వార్తాప్రభ) :

# అధిక విలువలు కలిగిన పంటలపై రైతులు దృష్టిసారించండి-డి ఏ వొ విజయ కుమారి

- మైలవరం ఆర్ ఎస్ కె లో జరిగిన సెమినార్ లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి



**మైలవరం,మార్చి 6 (వార్తాప్రభ) :** అధిక విలువలు కలిగిన కొబ్బరి, కోకో ,జీడిమామిడి వంటి పంటలు పెంచడంపై రైతులు దృష్టిసారించాలని జిల్లా వ్యవసాయ అధికారి డి ఎం ఎఫ్ విజయ కుమారి అన్నారు. మైలవరం మండల కేంద్రంలోని రైతుసేవాకేంద్రం నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సెమినార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి, యూనియన్ అగ్రికల్చర్ మినిస్టర్ శివరాజ్ సింగ్ చౌహాన్ "వ్యవసాయం మరియు గ్రామీణ పరివర్తన " అనే విషయంపై చర్చించారు.రైతుల కు ఉత్పాద కత మరియు అధిక విలువ కలిగిన పంటలు పెంచడం మరియు ఏఐ-ఆధారిత డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాక్చర్ పై చర్చించటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మ పిడి కె.మాధవీ లత,ఏ డి ఎ (డిటి సి) పి.మోనీష, మైలవరం ఏ డి ఎ యమ్.శ్రీనివాసరావు, మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారులు,పి ఏ సి ఎస్ చైర్మన్ కరెడ్ల వెంకట నారాయణ, ఏ ఇ ఓ, వివిఎ లు పాల్గొన్నారు.

# జెర్సీలు బహుకరణ



**మైలవరం,మార్చి 6 (వార్తాప్రభ) :** ప్రకాశం జిల్లాలో జరుగుతున్న 13వ ఏపీ స్టేట్ సీనియర్ మెన్ టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్షిప్ -2026 కు ఎన్టీఆర్ జిల్లా నుంచి ఎంపికైన క్రికెట్ టీమ్ సభ్యులకు మైలవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ శుక్రవారం జెర్సీ లు అందజేశారు. ఈ సందర్భంగా లితీష్ మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కలిగిన వారికి తన వంతు ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు.జెర్సీలు బహుకరిం చిన లంక లితీష్ కి టీమ్ మెంబర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - సీతారామపురం తండా

మైలవరం మండలం

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం.3/2026 తేది : 07-03-2026

యన్.టి.ఆర్. జిల్లా, మైలవరం మండలం, సీతారామపురం తండా గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్టు లేబరు పనుల నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లయి దారుల నుండి 2026-27 ఆర్థిక సం॥రము అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) ఈ దిగువ షెడ్యూల్ లో చూపిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.30-03-2026 తేదీ సోమవారం మధ్యాహ్నం గం॥ 2.00ని॥లకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే స్వీకరించబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణిత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లుదారుల సమక్షంలో ఆదే రోజు సాయంత్రం గం॥ 3.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండరు షరతులు ఇతర వివరములకు పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళలయందు కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణ పనులు మరియు వీధి దీపాల నిర్వహణ పనులు (ఎలక్ట్రిషియన్ -1 వ్యక్తి) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/-శ్రీమతి అజ్మీరా శివ, సర్పంచ్, గ్రామ పంచాయితీ - సీతారామపురం తండా
సం/- శ్రీ సి.హెచ్. ఉదయ్ కుమార్, కార్యదర్శి, గ్రామ పంచాయితీ - సీతారామపురం తండా

## గ్రామ పంచాయితీ కార్యాలయం - వెదురుబీడెం

మైలవరం మండలం

**టెండరు ప్రకటన**

ఆర్.ఓ.సి.నెం.3/2026 తేది : 07-03-2026

యన్.టి.ఆర్. జిల్లా, మైలవరం మండలం,వెదురుబీడెం గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్టు లేబరు పనుల నిమిత్తం అనుభవం గల ఏజెన్సీ లేదా సప్లయి దారుల నుండి 2026-27 ఆర్థిక సం॥రము అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) ఈ దిగువ షెడ్యూల్ లో చూపిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.30-03-2026 తేదీ సోమవారం మధ్యాహ్నం గం॥ 11.00ని॥లకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి వారిచే స్వీకరించబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణిత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. టెండర్లుదారుల సమక్షంలో ఆదే రోజు మధ్యాహ్నం గం॥ 12.30 ని॥లకు అప్పటికి హాజరైన టెండరు దారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. టెండరు షరతులు ఇతర వివరములకు పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళలయందు కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా నిర్వహణ పనులు (మోటార్ ఆపరేటర్లు-2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 2x500/- |
| 2) | వీధి దీపాల నిర్వహణ పనులు (ఎలక్ట్రిషియన్ -1 వ్యక్తి) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీ ముదుమంతల సాంబశివరావు, సర్పంచ్, గ్రామ పంచాయితీ - వెదురుబీడెం
సం/- శ్రీ సి.హెచ్. ఉదయ్ కుమార్, కార్యదర్శి, గ్రామ పంచాయితీ - వెదురుబీడెం

## గ్రామ పంచాయితీ కార్యాలయం - గుర్రాజుపాలెం

జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్

**టెండరు ప్రకటన**

తేది : 07-03-2026

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, గుర్రాజుపాలెం గ్రామ పంచాయతీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.30-03-2026 మధ్యాహ్నం గం.12.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ నిర్వహణ పనులు ఒక వ్యక్తి (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1x500/- |
| 2) | వీధి దీపముల రిపేరు నిర్వహణ పనులు (ఎలక్ట్రిషియన్ ఒక వ్యక్తి) (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీ నందు పనిచేసి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- తమటం వెంకట్రామయ్య, సర్పంచ్, గ్రామ పంచాయితీ , గుర్రాజుపాలెం, జి.కొండూరు మండలం
సం/- ఉయ్యాల రాజా, కార్యదర్శి, గ్రామ పంచాయితీ , గుర్రాజుపాలెం, జి.కొండూరు మండలం

## గ్రామ పంచాయితీ కార్యాలయం, చిన నందిగామ

జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా ఆంధ్రప్రదేశ్

**టెండరు ప్రకటన**

తేది : 07-03-2026

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, చిన నందిగామ గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.30-03-2026 మధ్యాహ్నం గం.11.00ల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | కాల పరిమితి | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ట్యాంకు ఆపరేటర్ - 02 | 01.04.2026 నుంచి 31.03.2027 వరకు | రూ. 3x500/- |
| 2) | వీధి దీపముల రిపేరు - 01 (ఎలక్ట్రీషియన్) | | |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- ధనేకుల శ్రీకాంత్, సర్పంచ్, చిన నందిగామ గ్రామ పంచాయితీ, జి.కొండూరు మండలం
సం/- ఉయ్యాల రాజా, కార్యదర్శి, చిన నందిగామ గ్రామ పంచాయితీ, జి.కొండూరు మండలం

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188